మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 17 సోమవారం | సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 01
Navabhoomi daily fallows..




# కరుగుతున్న డాలర్ డ్రీమ్స్



- అమెరికాలో ఉద్యోగిగా కాలుమోపాలంటే హెచ్1బీ వీసా తప్పనిసరి
- హెచ్1బీ వీసా పొందడం చాలా కష్టమైన ప్రక్రియ
- హెచ్1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన నిబంధనలు అమలు
- వీసా స్లాట్‌ను బుక్ చేసుకోవడమే అత్యంత కష్టతరం
- అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం స్టూడెంట్ వీసాలకు మాత్రమే ప్రాధాన్యత

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
అమెరికా' కల వదులుకోవాల్సిందేనా? ఏక ధ్రువ ప్రపంచంలో ఏకైక సూపర్ పవర్‌గా నిలిచిన అగ్ర రాజ్యం అమెరికాలో ఉద్యోగిగా కాలుమోపాలంటే హెచ్1బీ వీసా అవసరమనే సంగతి తెలిసిందే. ఏక ధ్రువ ప్రపంచంలో ఏకైక సూపర్ పవర్‌గా నిలిచిన అగ్ర రాజ్యం అమెరికాలో ఉద్యోగిగా కాలుమోపాలంటే హెచ్1బీ వీసా అవసరమనే సంగతి తెలిసిందే. అయితే హెచ్1బీ వీసా పొందడం చాలా కష్టమైన ప్రక్రియ. ఇటీవల కాలంలో హెచ్1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన నిబంధనలను అమలు చేస్తుండటంతో వీసా పొందడం చాలా కష్టంగా మారింది. ముఖ్యంగా భారతీయ టెకీలు హెచ్1బీ వీసాతోనే అమెరికాలో ఉద్యోగాలకు వెళ్తుంటారు. అయితే హెచ్1బీ వీసా లాటరీలో ఎంపిక కావడం, లేదా దాన్ని పునరుద్ధరించుకోవడం లేదా ఆమోదం పొందడం.. ఇలా ప్రక్రియ అత్యంత క్లిష్టంగా ఉంటుంది. అయితే.. ఇప్పుడు వీటి కంటే కూడా వీసా స్లాట్‌ను బుక్ చేసుకోవడమే అత్యంత కష్టంగా ఉందని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదొక పెద్ద పీడకలగా మారుతోందని వాపోతున్నారు. అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం స్టూడెంట్ వీసాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోందని హెచ్1బీ వీసా దరఖాస్తుదారులు చెబుతున్నారు. స్టూడెంట్ వీసా స్లాట్‌లకు మాత్రమే యూఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో హెచ్1బీ వీసాకు అపాయింట్మెంట్ బుక్ చేసుకోవడం చాలా కష్టంగా మారిందని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. 'చెన్నైలోని యూఎస్ కాన్సులేట్ ఏజెంట్లకు వీసా స్టాంపింగ్ అపాయింట్మెంట్ బుకింగ్‌ను ఔట్ సోర్స్ చేసిందా? నేను మూడు నెలలుగా హెచ్1బీ

# త్వరలో జనగణన!

- కులగణనపై రాని స్పష్టత
- తొలి దశను 2020 ఏప్రిల్ 1న ప్రారంభించాల్సి ఉండగా
- కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా
- మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకూ జనగణన కీలకం
- ఈ దఫా పౌరుల స్వీయ నమోదుకూ అవకాశం




న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
దశాబ్దానికి ఒకసారి చేపట్టే జనగణనను త్వరలో నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సన్నాహాలు మొదలుపెట్టినట్లు విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి.
అయితే కొంతకాలంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న కులగణనపై మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నాయి. ఈ దశాబ్దానికి సంబంధించిన జనగణన ప్రక్రియ తొలి దశను 2020 ఏప్రిల్ 1న ప్రారంభించాల్సి ఉండగా కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకూ ప్రస్తుత జనగణన కీలకం కానుంది. జనగణనలో కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసే కాలమ్‌ను చేర్చడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు. కులగణన చేపట్టాలని పలు రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దఫా పౌరుల స్వీయ నమోదుకూ అవకాశం కల్పించనున్నారు. తద్వారా ఇది తొలి డిజిటల్ జనగణనగా నిలవనుంది. అందుకోసం త్వరలో పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

**వివరాల కోసం 31 ప్రశ్నలు**
జనగణనలో భాగంగా సమగ్ర వివరాలు రాబట్టేందుకు రిజిస్ట్రార్ అండ్ సెన్సస్ కమిషనర్ కార్యాలయం 31 ప్రశ్నలను సిద్ధం చేసింది. మీ ఇంట్లో టెలిఫోన్, ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, సైకిల్, మోటార్ సైకిల్, కారు ఉన్నాయా తదితర వివరాలు తెలుసుకుంటారు.

# ఏపీలోనూ హైడ్రా!?

- ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైడ్రాను ఏర్పాటు చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్
- విజయవాడలో వరదలకు అక్రమ నిర్మాణాలే కారణమని వాదనలు
- బుడమేరు ఆక్రమించి భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడమే విపత్తు కారణం
- అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టేందుకే ఏపీలో హైడ్రా ప్రతిపాదన

**అమరావతి-నవభూమిబ్యూరో:** తెలంగాణలో హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, నాళాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, నాళాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. పేదలు, ధనికులు అనే తేడా లేకుండా ఎవరి అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా కూల్చివేస్తోంది. ఈ వ్యవస్థపై ఓవైపు ప్రశంసలు, మరోవైపు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైడ్రాను ఏర్పాటు చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడలో కొద్ది రోజుల క్రితం సంభవించిన వరదలకు అక్రమ నిర్మాణాలే కారణమని వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బుడమేరు కాలువను ఆక్రమించి భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడమే ఇంతటి విపత్తుకు కారణమైందని అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిరిగానే ఏపీలోనూ కూటమి ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, వరద కాలువల్లో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణలోని హైడ్రా తరహాలో రాష్ట్రంలోనూ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైతే కొత్త

## జంపింగ్ ఎమ్మెల్యేకు
# బిగిస్తున్న ఉచ్చు?

- ఫిరాయింపు చట్టం కింద జంప్ అయిన వారిలో 9 మంది సేఫ్
- జంపింగ్ ఎమ్మెల్యేల్లో ఒకరు కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ
- ఎన్నికల సంఘానికి సాంకేతికంగా దొరికిపోయిన ఎమ్మెల్యే

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణలో ఆ జంపింగ్ ఎమ్మెల్యేపై వేటు ఖాయం? అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యల విషయంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఏం జరగనుంది? అనే ఆసక్తి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ వరదలతో అల్లాడుతుంటే.. పార్టీ ఫిరాయింపులపై తెలంగాణలో రాజకీయ రొద జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ టార్గెట్ చేసుకోవడం రచ్చ రేపుతోంది. మధ్యలో 'ఆంధ్రా' అంశం రావడంతో వివాదం చినికిచినికి గాలివానగా మారింది. కాగా.. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేల్లో ఒకరు మరణించారు. ఆ స్థానాన్ని (సికింద్రాబాద్ కంటోన్మెంట్) కాంగ్రెస్ ఉప ఎన్నికలో కైవసం చేసుకుంది. 10 మంది శాసన సభ్యులు కాంగ్రెస్‌లోకి వెళ్లారు. అంటే సాంకేతికంగా బీఆర్ఎస్‌కు మిగిలిన ఎమ్మెల్యేలు 27 మంది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యల విషయంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఏం జరగనుంది? అనే ఆసక్తి నెలకొంది. మిగతా 9 మంది సేఫ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల్లో 9 మంది పదవులకు ఎటువంటి ముప్పు లేకపోవచ్చునేది రాజకీయ నిపుణుల అభిప్రాయం. దీనికి వారు చూపే కారణాలు కూడా సహేతుకంగానే ఉన్నాయి. అయితే, ఒక్కరి విషయంలోనే మాత్రం అనర్హత వేటు తప్పదనే వాదన వినిపిస్తోంది. గతంలో మంత్రి పదవి నిర్వహించిన అనుభవం సొంతం. కానీ, నిను వీడను నీడను నేను అంటూ బ్యాడ్ లక్ ఎప్పుడూ వెంటాడుతూ ఉంటోంది. పోటీకి దిగడంతోనే.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిన 10 మందిలో ఆయన ఒక్కరి పరిస్థితే ఎందుకిలా అయిందంటే.. ఆ ఎమ్మెల్యే సాంకేతికంగా దొరికిపోవడమే అనే కారణాన్ని చూపుతున్నారు. పార్టీ మారిన ఆయన.. ఆ పార్టీ గుర్తుపై ఎన్నికల్లో పోటీకి దిగడమే కొంప ముంచిందని చెబుతున్నారు. వాస్తవానికి ఆయన ఎన్నికల్లో పోటీకి దిగింది మంత్రి పదవిని ఆశించే. ఓడినా, గెలిచినా

# నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికే ఏపీ బీజేపీ పగ్గాలు!

- ముగియనున్న దగ్గుపాటి పురంధేశ్వరీ పదవీకాలం
- ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని నిర్ణయం
- బీజేపీ అధిష్టానం మదిలో మాజీ సీఎం నల్లారి



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పదవీకాలం త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో తరువాత ఈ పదవిని ఎవరికి అప్పగిస్తారు ? అన్న ఆసక్తికర చర్చ నడుస్తున్నది. కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వ, రాష్ట్రంలో కూటమి సర్కార్ ఉన్న నేపథ్యంలో ఈ పదవి ప్రస్తుతం కీలకంగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో బీజేపీకి ఎక్కువ మంది అధ్యక్షులు రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు ఉండేది. ఆంధ్ర, తెలంగాణ విభజన తర్వాత రాష్ట్ర అధ్యక్షులుగా రెండు సార్లు కమ్మ, రెండు సార్లు కాపు నేతలకు అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ సారి రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని బీజేపీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తుంది. - మిగతా 2లో

## స్టాంపులు, రిజిస్ట్రేషన్ల
# మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధం!



**అమరావతి-నవభూమిబ్యూరో:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధమైంది. నేడో, రేపో ఉత్తర్వులు జారీ కానున్నాయి. అతని హయాంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమాలు చోటు చేసుకోవడం, సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఓ సంస్థకు అనుకూలంగా నిబంధనలు రూపొందించి టెండరు కట్టబెట్టడం, వారికి రూ.30 కోట్లు ధారపోయడం, వైకాపా నేతలకు లబ్ధి కలిగించేలా ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఉత్తర్వులు ఇవ్వడం, అడ్డగోలుగా ఉద్యోగుల బదిలీలు, మార్గదర్శి చిట్స్‌పై కేసుల నమోదే లక్ష్యంగా ఎలాంటి ఫిర్యాదు లేకున్నా వెంటాడి వేధించడం తదితర అంశాలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా నుంచి ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. వీటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, అంశాల వారీగా స్పష్టత తీసుకుంది. ఆయన అవకతవకలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. కేంద్రం నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయన పదవీకాలం ముగియడంతో మళ్లీ వెనక్కి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలోనే ఆయనపై చర్యలకు ఉపక్రమించింది.

# నేడు గణేశ్ నిమజ్జనం

## ట్యాంక్‌బండ్ చుట్టూ 135 క్రేన్లు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** గణేశ్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## తెలంగాణలో మొదటి
# కంటెయినర్ పాఠశాల సిద్ధం



**ములుగు-నవభూమి:** జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బంగారు పల్లి గొత్తికోయగుంపు అటవీ ప్రాంతంలో ఉంటుంది. ఇక్కడ శాశ్వత నిర్మాణాలకు అటవీశాఖ అనుమతించదు. ఈ తండాలోని పిల్లలు సౌకర్యవంతంగా లేని ఓ గుడిసెలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఓ ఉపాధ్యాయిని, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు. కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. ఈ క్రమంలో కలెక్టర్ దివాకర వినూత్నంగా ఆలోచించి కంటెయినర్(ప్రీ ఫ్యాబ్రికేటెడ్) పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ నిధులు రూ.13 లక్షలతో చేపట్టిన ఈ పనులు పూర్తికావొచ్చాయి. వచ్చే వారంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో 12 వరకు డ్యూయల్ డెస్కులతోపాటు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కూర్చోవడానికి 3 కుర్చీలు పట్టే స్థలం ఉంటుంది.

# దివాళా ఆస్తులు Lier పాలు!?



- మొన్న రూ.200 కోట్ల అప్పుల వ్యాపారి మాయం
- నేడు రూ.30 కోట్ల అప్పుల వ్యాపారి జాడ లేదు
- రుణదాతలను ఏమార్చేందుకు 'Lier' పథకం
- 'దివాళా' దారుల దారి Lier ఇంటికే ఎందుకు?
- ఇద్దరు ప్రముఖ వ్యాపారుల తీరుపై అనుమానాలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 16 (తుమ్మలపల్లి ప్రసాద్/ నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్):** ఖమ్మం నగరంలో వందలాది కోట్ల రూపాయల విలువైన ప్రముఖ వ్యాపారుల ఆస్తులు ఎవరి పాలవుతున్నాయి? దివాళా పేరుతో ప్రముఖ వ్యాపారుల ఆస్తులపై కన్నేసిందెవరు? తాము ఇచ్చినంత తీసుకుని సెటిల్మెంట్ చేసుకోవాలని రుణదాతలను బెదిరిస్తున్నదెవరు? రాజకీయ అండతో పేట్రేగిపోతున్న ఓ అబద్ధాలకోరు (లయర్) బారి నుంచి తమను ఆదుకునేదెవరని బాధిత రుణదాతలు ఆందోళన చెందుతున్నారు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మథనపడుతున్నారు. చట్టప్రకారం, న్యాయపరంగా జరగాల్సిన ప్రక్రియను ఈ లయర్ తన చేతుల్లోకి తీసుకోవడమేంటనే ప్రశ్నలు ఉద్భవిస్తు_న్నాయి. విషయం లోకి వెడితే..
ఖమ్మం నగరంలో ఇటీవల కొందరు ప్రముఖ వ్యాపారులు అకస్మాత్తుగా మాయ ఎమవుతున్న సంగతి తెలిసిందే. దాదాపు రూ.200 కోట్ల వరకు అనేక మంది నుంచి అప్పులు చేసిన

# జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు

- చెబితే చంపేస్తామన్నారు: జానీ మాస్టర్‌పై బాధితురాలి ఆరోపణలు
- జానీ మాస్టర్ నుంచి ప్రాణహాని ఉన్నట్లు పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు
- జనసేన పార్టీకి దూరంగా ఉండాలని జానీ మాస్టర్‌కు పార్టీ తాఖీదులు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అత్యాచార ఆరోపణలతో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై నమోదైన కేసులో నార్సింగి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధితురాలు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేయగా, ఇక్కడి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులకు బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. 2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యారని.. 2019లో అతడి వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరినట్లు ఆమె తెలిపింది. ఓసారి ముంబయి వెళ్లిన సమయంలో తనను లైంగికంగా వేధించారని.. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించారని ఆరోపించింది. షూటింగ్‌కు సంబంధించిన వాహనంలోనూ వేధింపులకు పాల్పడ్డారని పోలీసులకు ఆమె చెప్పారు. గత నెల 28న అనుమానాస్పద పార్శిల్ తన ఇంటి

## నర్సింగ్ విద్యార్థిని మృతిపై స్పందించిన ఏసీపీ

**హైదరాబాద్-నవభూమి** హైదరాబాద్ గచ్చిబౌలిలోనర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతిపై ఏసీపీ శ్రీకాంత్ స్పందించారు. సోమవారం ఉదయం 4 గంటలకు డయల్ 100కు కాల్ వచ్చిందని తెలిపారు. వెంటనే పోలీసులు హోటల్ రూంకి వెళ్లి చూడగా రూమ్‌లో బీరు సీసాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నామని, పోస్ట్‌మార్టం తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.



కాగా, హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రముఖ హోటల్‌లో దారుణం చోటుచేసుకున్నది. ఓ నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మరణించింది. అయితే ఆమెపై లైంగిక చేసి ఆత్మహత్యగా చిత్రిస్తున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు.

గచ్చిబౌలిలోని రెడ్‌స్టోన్ హోటల్ రూమ్‌లో ఓ యువతి ఉరివేసుకున్న స్థితిలో చనిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతురాలిని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన నర్సింగ్ విద్యార్థిని శృతిగా గుర్తించారు.




## నిండుకుండలా మానేరు డ్యాం.. రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**కరీంనగర్ --నవభూమి** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ లోని( లోయర్ మానేర్ డ్యామ్‌జలకళ సంతరించుకున్నది. వర్షాల కారణంగా ప్రాజెక్టుకు విపరీతమైన ఇన్‌ఫ్లోలు వస్తున్నందున ఎల్‌ఎమ్‌డీ నీటి నిల్వ సామర్థ్యం 24 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 23 టీఎంసీలకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఇంజినీరింగ్ అధికారులు రెండు గేట్లు ఎత్తి(, మూడు వేల క్యూసెక్కుల నీటిని మానేరు వాగులోకి వదిలారు. మిడ్ మానేరు నుంచి వచ్చే ఇన్ ఫ్లో స్థాయిని బట్టి గేట్లు మూసివేసే అవకాశం ఉంది.సాయంత్రం లేదా రాత్రి క్లోజ్ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా, లోయర్ మానేరులో నీటిని చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మానేరు నది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలలో నివసించే ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు, గొర్రెల కాపరులు, రైతులు నది దగ్గరకు వెళ్లవద్దని సూచించారు.

## వికారాబాద్ జిల్లాలో గణేష్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఎస్ఐ



**హైదరాబాద్-నవభూమి** ఫుల్లుగా మద్యం సేవించి ఓ ఎస్ఐ గణేష్ విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఈ సంఘటన వికారాబాద్(జిల్లా పూడూరు మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనిలోని గణేష్ నిమజ్జన కార్యక్రమం జరుగుతుండగా ఎస్ఐ మధుసూదన్ రెడ్డి మద్యం మత్తులో అక్కడికి చేరుకున్నాడు. స్థానికులతో వాగ్వాదానికి దిగి గణేష్ విగ్రహాన్ని ఎస్ఐ ధ్వంసం చేశాడని భక్తులు తెలిపారు. హిందు ధర్మాన్ని, దేవుణ్ణి అవమానించిన ఎస్ఐ మధుసూదన్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని భక్తులు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## మోదీ జీ.. 4 నెలలైనా ఆర్ఆర్ ట్యాక్స్‌పై చర్యలు తీసుకోలేదు ఎందుకు: కేటీఆర్



**హైదరాబాద్-నవభూమి** తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ గురించి ప్రధాని మోదీ మాట్లాడి నాలుగు నెలలు గుడుస్తున్నా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతిలో కూరుకుపోయిందని స్పీచ్‌లు ఇస్తారు. కానీ మీ క్యాబినెట్‌లోని మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆర్ఆర్ ట్యాక్స్ గురించి గానీ, కాంగ్రెస్ అవినీతి గురించి గానీ ఎందుకు మాట్లాడరు అని ప్రశ్నించారు. వారు మీతో ఏకీభవించట్లేదా లేకా.. మీ విమర్శ కేవలం ఎలక్షన్ స్టంటా? అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆర్ఆర్ ట్యాక్స్ గురించి ప్రధాని మోదీ మాట్లాడిన వీడియోను పోస్ట్ చేశారు.

## ఐరన్ లోడ్ లారీ బోల్తా.. డ్రైవర్ మృతి



**హైదరాబాద్-నవభూమి** ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడి డ్రైవర్ అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని తారామతిపేట పరిధిలో ఓఆర్ఆర్‌పై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని సత్యసాయి అనంతపురం జిల్లా హిందూపూర్ మోడల్ కాలనీకి చెందిన డ్రైవర్ రాజగోపాల్‌చారి (28) ఐరన్ లోడు లారీతో రాయిపూర్ నుంచి బెంగళూరుకు ఓఆర్ఆర్‌పై వెళ్తున్నాడు.తెల్లవారుజామున తారామతిపేట వద్ద ఓఆర్ఆర్ 10వ ఎగ్జిట్ సమీపంలో టోల్‌గేట్ దాటగానే లారీ అదుపుతప్పి ఓఆర్ఆర్ పైనుంచి కింద సర్వీస్ రోడ్డుపై బోల్తాపడింది. డ్రైవర్ రాజగోపాల్‌చారి లారీ క్యాబిన్‌లో ఇరుక్కు పోయి అక్కడికక్కడే మృతిచెందాడు. క్లీనర్ బాబాజాన్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడ్డ బాబాజాన్‌ను దవాఖానకు తరలించారు. క్యాబిన్‌లో ఇరుక్కు పోయిన రాజగోపాల్‌చారి మృతదేహాన్ని గ్యాస్ కట్టర్ సాయంతో వెలికితీశారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## ఖైరతాబాద్ గణేశుడికి భారీగా విరాళాలు..



**హైదరాబాద్-నవభూమి** ఖైరతాబాద్ మహాగణపతి హుండీలో విరాళాల వర్షం కురిసింది. ఎన్నడూ లేనంత స్థాయిలో భారీగా హుండీ ఆదాయం వచ్చి చేరింది. కేవలం హుండీ కానుకల ద్వారానే 70 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఇక మహా గణపతికి సంబంధించిన హోర్డింగ్లు, ప్రకటనల ద్వారా మరో రూ.40 లక్షలు ఆదాయం సమకూరినట్లు చెప్పారు. దీనికితోడు ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ జరిగింది. అంటే.. ఈసారి ఖైరతాబాద్ మహా గణపతికి రూ.కోటికిపైనే ఆదాయం వచ్చిందనమాట. హుండీ లెక్కింపును తొలిసారిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరపడం విశేషం.

**నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి...**

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి సిద్ధమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా సోమవారం ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్రల తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇవాళ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు.

ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. హుస్సేన్ సాగర్ చుట్టూ భారీగా క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ మొత్తంగా 31 క్రేన్లు ఏర్పాటు అయ్యాయి. క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది.

**బారులు తీరిన గణనాథులు**

మరోవైపు గణేష్ విగ్రహాల నిమజ్జనాలతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా ట్రాఫిక్‌జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాల కోసం భారీగా వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఖైరతాబాద్, లక్డీకాపూల్ సహా పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించింది. ఖైరతాబాద్, లక్డీకాపూల్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వినాయక నిమజ్జనాలు ఆలస్యం అవుతున్నాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ సరిపడా క్రేన్లు లేకపోవడంతో నిమజ్జనం కోసం గణనాథులు బారులు తీరాయి. దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. అర్ధరాత్రి నుంచి నిమజ్జనాల కోసం గణనాథులు వెయిటింగ్‌లో ఉన్నాయి. ఖైరతాబాద్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలను పోలీసులు మూసివేశారు. ట్యాంక్ బండ్‌కు వచ్చే వాహనాలను దారి మళ్లించారు.

## నిమజ్జనంలో 15వేల మంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది



**హైదరాబాద్-నవభూమి** గణేష్ నిమజ్జనం నేపథ్యంలో బల్దియా అన్ని ఏర్పాట్లు పూ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. మొత్తం 15 వేల మంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది నిమజ్జనంలో పాల్గొంటున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 465 క్రేన్స్, హుస్సేన్ సాగర్లో 38 క్రేన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జీహెచ్‌ఎంసీ నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి అసలైన పని ఉంటుందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు.సెలవులు రద్దు...

కాగా.. రేపటి మహా నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ తరఫున ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో 160 గణేష్ టీమ్స్ పనిచేయనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు అయ్యాయి. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పాల్గొననున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువులలో నిమజ్జనానికి ఏర్పాటు చేశారు. అలాగే రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి: మంత్రి పొన్నం..**

హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం ఖైరతాబాద్ మహాగణపతిని మంత్రి దర్శించుకున్నారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. రేపు నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు. అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక అధికారులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రేపు (మంగళ వారం) ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు

ముందు ఉందని.. దానిపై 'ఇదే నీ చివరి షూటింగ్' అని రాసి ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. తనకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని.. జానీ మాస్టర్ నుంచి ప్రాణహాని ఉన్నట్లు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

షూటింగ్‌కు సంబంధించిన వాహనంలోనూ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన పార్టీ నేత జానీ మాస్టర్ వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఈ మేరకు ఆయన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన ఒక యువతి జానీ మాస్టర్‌పై కేసు పెట్టింది. 2019 ఢీ షో ప్రోగ్రామ్‌లో భాగంగా ఆయనతో కలిసి ముంబై వెళ్లినప్పుడు ఆయన తనపై అత్యాచారం చేశారని ఆ యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. అత్యాచారం చేయడమే కాకుండా మతం మార్చుకుని తనను పెళ్లి చేసుకోవాలని బెదిరించారని ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించారని ఆరోపించింది. షూటింగ్‌కు సంబంధించిన వాహనం లోనూ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది.ఆగస్టు 28న అనుమానాస్పద పార్శిల్ తన ఇంటి ముందు ఉందని.. దానిపై 'ఇదే నీ చివరి షూటింగ్' అని రాసి ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. తనకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని.. జానీ మాస్టర్ నుంచి ప్రాణహాని ఉన్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీసులు జానీ మాస్టర్ పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఫిర్యాదును నార్సింగి పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు. దీంతో నార్సింగ్ పోలీసులు విచారణ చేపట్టారు. కాగా ఫిర్యాదు చేసిన యువతి 2017 నుంచి ఆయన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేస్తోంది. %ూశ్రీంశీ =ఋం% - అమరావతి రాజధాని మీద నారాయణ సంచలన వ్యాఖ్యలు కాగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జానీ మాస్టర్ వీరాభిమాని. ఆ పార్టీ తరఫున ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనను స్టార్ క్యాంపెయినర్ గా నియమించారు.

పలు నియోజకవర్గాల్లో జనసేన పార్టీ తరఫున జానీ మాస్టర్ ప్రచారం చేశారు. అంతేకాకుండా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ తరఫున కూడా ప్రచారం నిర్వహించారు.

తన సొంత నియోజకవర్గమైన నెల్లూరు నుంచి సీటును ఆశించినా పవన్ సీటు ఇవ్వలేదు. తరచూ పవన్ పైన, మెగా ఫ్యామిలీపైన పలు వేదికలపై జానీ మాస్టర్ ప్రశంసల వర్షం కురిపిస్తుంటారు.

## కరుగుతున్న డాలర్ డ్రీమ్స్

**(1వపేజీ తరువాయి)**వీసా స్టాంపింగ్ కు డ్రాప్ బాక్స్ అపాయింట్‌మెంట్ కోసం వెతుకుతున్నాను. అందుబాటులో ఉన్న స్లాట్‌లు ఏవీ లేవు. గతంలో ఈ పరిస్థితి ఎప్పుడూ లేదు. ఇప్పుడు ఏజెన్సీల ద్వారా స్లాట్ ను బుక్ చేసుకోవాల్సి ఉంటుందని మిత్రుల ద్వారా విన్నాను. ఇది నిజమేనా?' అని హెచ్1బీ వీసాను ఆశిస్తున్న ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. "ఈ ఇబ్బంది కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రారంభమైంది. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. అధికారిక యూఎస్, ఇండియా వెబ్‌సైట్ల ద్వారా భారతదేశంలో వీసా డ్రాప్ బాక్స్ అపాయింట్‌మెంట్ స్లాట్‌ను కనుగొనడం ఒక పీడకలగా మారింది. కానీ బ్రోకర్లు/ఏజెంట్లు దానిని 'నిర్దిష్ట' మొత్తానికి పొందొచ్చు. మీకు తెలుసా? ఇదొక కుంభకోణం జాగ్రత్త" అని ఆయన అమెరికా రాయబార కార్యాలయానికి ట్యాగ్ చేశారు. "భారతదేశంలో హెచ్1బీ వీసా పునరుద్ధరణ కోసం డ్రాప్ బాక్స్ అపాయింట్మెంట్ పొందడం అనేది నిరాశకు మించినది. వ్యవస్థ ఎందుకు విచ్ఛిన్నమైంది" అని మరొకరు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అలాగే కొంతమంది దరఖాస్తుదారులు కూడా తమ నిరాశను వ్యక్తం చేశారు. స్లాట్ ను బుక్ చేయడానికి ప్రయత్నించినప్పుడు వెబ్ సైట్ సరిగ్గా పని చేయలేదని వాపోయారు. ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు వీసా స్లాట్‌లు అందుబాటులో లేకపోవడంతో హెచ్1బీ వీసా దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీసా స్లాట్ బుక్ చేసుకోవడానికే ఇన్ని ఇబ్బందులు ఉంటే ఇక అమెరికాలో గ్రీన్ కార్డ్ దశకు చేరుకునే వరకు వలస ప్రక్రియ ఎంత కష్టతరంగా ఉంటుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చుంటున్నారు.

## జంపింగ్ ఎమ్మెల్యేకు బిగిస్తున్న ఉచ్చు?

**(1వపేజీ తరువాయి)**మంత్రివర్గంలో స్థానం ఇస్తామనే హామీతోనే కాంగ్రెస్‌లోకి వెళ్లారని చెబుతున్నారు. ఇక సగం పోటీకి వచ్చేసరికి ఓడిపోతేనే మంత్రి పదవి దక్కుతుందనే ఆలోచనకు వచ్చారని సమాచారం.చివరకు ఆయనను ఓటమే పలకరించింది. అనర్హత అయితే.. పొరపాటున ఇప్పుడు అనర్హత వేటుకు గురైతే ఆ ఎమ్మెల్యే పరిస్థితి భలే చిత్రంగా ఉంటుంది. గతంలోనూ వేరే పార్టీ నుంచి గెలిచి రాజీనామా చేసి అధికార పార్టీలో చేరారు. రాజీనామాతో ఉప ఎన్నికకు వెళ్లి ఓడిపోయారు. మరోసారి గెలిచిన మంత్రి అయి నప్పటికీ ఆయన అభిమాన నాయకుడు అనూహ్యంగా మరణించడంతో అంతా తలకిందులైంది. 2014 తర్వాత మారిన రాజకీయ సమీకరణాలతో ఆ ఎమ్మెల్యే అధికార పార్టీని ఆశ్రయించారు. మళ్లీ గత ఏడాది ఆ పార్టీ పరాజయంతో గెలిచిన పార్టీలోకి జంప్ అయ్యారు. కానీ, సాంకేతికంగా దొరికిపోవడంతో చిక్కుల్లో పడున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ఏపీలోనూ హైడ్రా!?

**(1వపేజీ తరువాయి)**చట్టం తీసుకొస్తామని నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు జలవనరులను ఆక్రమించారని ఆరోపించారు. భారీగా చేపట్టిన అక్రమ నిర్మాణాలతో వరద నీరు నివాస ప్రాంతాలను ముంచెత్తిందన్నారు. ఆక్రమ నిర్మాణాల తొలగింపుతోనే భవిష్యత్తులో విజయవాడ తరహా విపత్తులు రాష్ట్రంలో తిరిగి తలెత్తవని నారాయణ అభిప్రాయపడ్డారు. ఈ తరహా ఆక్రమణల విషయంలో ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అయితే పేదలకు చెందిన నిర్మాణాల విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తొలగిస్తామని చెప్పారు. విజయవాడలో బుడమేరు వరదలు మానవ తప్పిదం కాదని.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. కొందరు స్వార్థంతో నీటి వనరులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కారణంగా లక్షలాది మంది ప్రజలు వరదలతో తీవ్రంగా నష్టపోతున్నారని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ఉపేక్షించబోమని హెచ్చరించారు. అగ్ర రాజ్యంలో ఇది మినీ భారత్! గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడలో ముంపు సమస్య తలెత్తకుండా ప్రారంభించిన వరదనీటి ప్రవాహ ప్రాజెక్టు పనులను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. బుడమేరు పొంగటంతో విజయవాడలో మూడు రోడ్లకు దాదాపు 40 చోట్ల గండ్లు కొట్టాల్సి వచ్చిందని నారాయణ తెలిపారు. ముంపు నీటిని పంపింగ్ చేసి బయటకు పంపామన్నారు. విజయవాడలో బుడమేరు కాలువతోపాటు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లోనూ నీటి వనరుల ఆక్రమణలపై సర్వే ప్రారంభిస్తామని తెలిపారు. ఇందుకోసం అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు. వరదనీటి కాలువల వెడల్పు ఎంత? అవి ఎంతవరకు ఆక్రమణలకు గురయ్యాయి? ఆక్రమిత ప్రాంతంలో ఎన్ని నిర్మాణాలు ఉన్నాయి? వాటిలో పేదలవి ఎన్ని? పెద్దలకు చెందినవి ఎన్నో గుర్తిస్తామని వెల్లడించారు. నారాయణ వ్యాఖ్యలతో ఏపీలోనూ హైడ్రా వ్యవస్థ ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే హైడ్రా తెలంగాణలో మాదిరిగా ఎలాంటి సంచలనాలకు కేంద్రంగా మారుతుందో వేచిచూడాల్సిందే.

# దివాళా ఆస్తులు Lier పాలు!?

**(1వపేజీ తరువాయి)**ఖమ్మం నగరంలోని ఓ ప్రముఖ వ్యాపారి రెండున్నర నెలలుగా జాడలేకుండా పోయాడు. ఇతని ఆచూకీ కోసం రుణదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇదే దశలో తనకు రాజకీయ అండ ఉందని, రాష్ట్రంలోని ఓ ఎంపీ తన కనుసన్నల్లోనే ఉంటాడని చెప్పుకుంటున్న 'అబద్ధాలకోరు' (లయర్) అప్పులు చేసి మాయమైన వ్యాపారిని తన దారిలోకి తెచ్చుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. నెలరోజులపాటు వ్యాపారిని తన వెంట బెట్టుకుని విదేశాల్లో చక్కర్లు కొట్టిన లయర్ ఆ తర్వాత ఖమ్మం తిరిగి వచ్చాడట. ఓ ప్రణాళిక ప్రకారం రుణదాతలను తన వద్దకు రప్పించుకుని ఫలానా ప్రముఖ వ్యాపారి ఆస్తులన్నీ తాను కొనుగోలు చేశానని చెబుతున్నాడట. అప్పు మొత్తంలో ఓ 20 శాతం వరకు చెల్లించే విధంగా తాను పూచీకత్తు తీసుకుంటానని, ఇందుకు అంగీకరించని పక్షంలో కోర్టుల్లో కేసులు దాఖలు చేసుకోవచ్చని బాధితులను బెదిరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఓ ఎంపీ, మరో మంత్రి సన్నిహితులని, తనకు రాజకీయ పలుకుబడి ఉందని, ఎవరూ ఏమీ చేయలేరని బాధితులను భయకంపితం చేస్తూ 20 శాతం సెటిల్మెంట్లకు అంగీకరించాలని ఒత్తిడి చేస్తున్నాడట. ఇదే దశలో ఇప్పటికే కొన్ని ప్రధాన ఆస్తులను లయర్ తన పేరుపై బదిలీ చేయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఓ ప్రముఖ విద్యా సంస్థలో రూ.30 కోట్ల భాగస్వామ్యాన్ని తన పేరుపై రాయించుకున్నట్లు వ్యాపార వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే రూ.200 కోట్ల మేర అప్పులు చేసిన ప్రముఖ వ్యాపారి ఈ లయర్ నీడలో ఉండగా, తాజాగా మరో పత్తి ఖరీదుదారు కూడా ఇతని పంచనే చేరినట్లు వ్యాపార వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పత్తి ఖరీదుదారునిగా ప్రాచుర్యం పొందిన ఈ వ్యాపారి గతంలో ఓ ప్రముఖ సంస్థలో డైరెక్టర్ గా కూడా వెలగబెట్టాడు. అయితే ఈ ఖరీదుదారుని ఆర్థిక స్థితిని పసిగట్టిన సదరు సంస్థ ముఖ్యులు ఇతన్ని డైరెక్టర్ పదవి నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రూ.30 కోట్ల వరకు తాను అప్పులు చేసినట్లు పేర్కొంటూ ఈ వ్యాపారి దివాళా ప్రకటన దిశగా చర్యలు ప్రారంభించారట. కానీ ఈ వ్యాపారిని కూడా తన గుప్పిట్లోనే పెట్టుకున్న లయర్ ఇతని ఆస్తులను కూడా కైంకర్యం చేసేందుకు స్కెచ్ వేసినట్లు ఖమ్మం వ్యాపారుల్లో చర్చ జరుగుతోంది. రూ.30 కోట్ల వరకు రుణదాతలకు ఎగనామం పెట్టేందుకు సిద్ధమైన పత్తి ఖరీదుదారున్ని కూడా లయర్ ఇతర రాష్ట్రాలకు టూర్ తీసుకువెళ్లారట. ప్రస్తుతం అక్కడే ప్రణాళికలు రచిస్తూ రుణదాతలకు ఎలా శఠగోపం పెట్టాలనే అంశంపై సమాలోచనలు చేస్తున్నారట. అంతేకాదు 30 శాతం మేరకు సెటిల్మెంట్ చేసుకోవాలని రుణదాతలకు ఇప్పటికే వర్తమానం పంపి ఒత్తిడి చేస్తున్నాడట.

**లయర్ వద్దకే ఎందుకు క్యూ కడుతున్నారు?**

ఖమ్మం నగరంలో వందల కోట్ల మేరకు అప్పులు చేసి ఉడాయిస్తున్న ప్రముఖ వ్యాపారులు కేవలం ఒకే వ్యక్తిని ఆశ్రయిస్తుండడం పలు అనుమానాలకు తావు కల్పిస్తోందని వ్యాపార వర్గాలు అంటున్నాయి. రూ.30 కోట్ల వరకు రుణదాతలకు టెండర్ పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్న వ్యాపారికి అప్పులకు మించి ఆస్తులున్నట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. కానీ ఆస్తులను దాచిపెట్టి రుణదాతలకు ఎలా ఎగ్గొట్టాలనే అంశంపై అబద్ధాలకోరు లయర్ సలహాలు, సూచనలు ఇస్తున్నాడనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా రూ.200 కోట్ల మేర రుణాలు చేసి ఉడాయించిన మరో ప్రధాన ప్రముఖ వ్యాపారి ఆస్తుల విషయంలోనూ అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవ పరిస్థితుల్లో ఆయా వ్యాపారులు దివాళా తీస్తే ఇప్పటికే ఐపీ దాఖలు చేసేవారని అంటున్నారు. ఐపీ దాఖలు చేయకుండా కాలయాపన చేస్తూ, ఆస్తులను ఇతరుల పేర్లపైకి మార్చడం వెనుక గల కుట్రకు లయర్ ప్రధాన కారకునిగా అనుమానిస్తున్నారు. ఆస్తులన్నీ ఇలా ఇతరుల పేర్లపైకి మార్చుకున్నాక రుణదాతలను నిండా ముంచడానికే వ్యాపారులతో కలిసి లయర్ పథక రచన చేశాడంటున్నారు. కాగా ఈ అబద్దాల కోరు మనస్తత్వాన్ని పసిగట్టిన కొందరు రుణదాతలు ఇప్పటికే కోర్టుల్లో కేసులు దాఖలు చేశారని తెలుస్తోంది. ఒకే సామాజికి వర్గానికి చెందిన ఈ ఇద్దరు ప్రముఖ వ్యాపారులు 'దివాళా' పేరుతో ఒకే వ్యక్తి నీడన చేరుతుండడంపై భిన్న వాదనలు ఉన్నాయి. మొత్తంగా ఖమ్మం నగరంలోని ప్రముఖ వ్యాపారుల ఆస్తులను దివాళా పేరుతో లయర్ చాకచక్యంగా హస్తగతం చేసుకుంటున్నాడనే ప్రచారం మాత్రం ఖమ్మం నగరంలో జోరుగా సాగుతోంది.

## నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికే..

**(1వపేజీ తరువాయి)**కల వదులుకోవాల్సిందేనా? ఇప్పటి వరకు కోస్తా ప్రాంతానికి చెందిన వారికి అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ఈ సారి రాయలసీమ ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి అధ్యక్ష్య పదవిని అప్పగించాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన కిరణ్ రాజంపేట ఎంపీగా వైసీపీ అభ్యర్థి మిథున్ రెడ్డి చేతిలో ఓడారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
3
మంగళవారం
17, సెప్టెంబర్, 2024





## ప్రభుత్వ హాస్పిటల్ నుంచి నవజాత శిశువును ఎత్తుకెళ్లిన



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రభుత్వ హాస్పిటల్ నుంచి నవజాత శిశువును ఒక మహిళ ఎత్తుకెళ్లింది. అంతా చూస్తుండగానే చాలా దర్జాగా పసి బిడ్డను చోరీ చేసింది. ఆసుపత్రిలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని బేగుసరాయ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లోహియా నగర్‌కు చెందిన నందినీ దేవి ఆదివారం బేగుసరాయ్‌లోని సదర్ హాస్పిటల్‌లో మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే నవజాత శిశువును తల్లికి నర్సులు అప్పగించలేదు. ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో ఉంచారు.కాగా, ఆదివారం సాయంత్రం 7 గంటలకు శిశువుకు పాలు పట్టేందుకు కుటుంబ సభ్యులు ఆ యూనిట్‌లోకి వెళ్లారు. అయితే పసి బిడ్డ కనిపించకపోవడంతో వారు ఆందోళన చెందారు. శిశువు మిస్సింగ్ గురించి హాస్పిటల్ సిబ్బందిని నిలదీశారు. వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లోకి ప్రవేశించిన ఒక మహిళ పసి బిడ్డను ఎత్తుకెళ్లినట్లు గ్రహించారు. మరో ఇద్దరు మహిళలతో కలిసి ఆమె ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా నవజాత శిశువును మహిళ ఎత్తుకెళ్లిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## పట్టాలు తప్పిన గూడ్స్ ట్రైన్.. రైళ్ల రాకపోకలకు అంతరాయం



**న్యూఢిల్లీ- నవభూమి:** మధ్యప్రదేశ్‌లో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. పశ్చిమ మధ్య రైల్వే పరిధిలో సోమవారం మధ్యాహ్నం 12:45 గంటలకు గూడ్స్ రైలు పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. భోపాల్ సమీపంలోని మిస్రోడ్ %-% మండిదీప్ రైల్వే స్టేషన్ల మధ్య గూడ్స్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. ఆ మార్గాన్ని పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు.

## వరదలతో యూపీ అతలాకుతలం.. 14 మంది మృతి



**న్యూఢిల్లీ- నవభూమి:** భారీ వర్షాలు, వరదలకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అతలాకుతలమవుతోంది. గత శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గంగా, శారదా, ఘఘ్రా సహా తదితర నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి దీంతో నదీ పరివాహ ప్రాంతాల్లోకి వరద పోటెత్తుతోంది. ఇక ఈ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా తెలిపారు. %మీరట్‌లోని జాకీర్ కాలనీలో భవనం కూలిన ఘటనలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక గోండాలో ఆదివారం జరిగిన వేర్వేరు ఘటనల్లో ఓ మహిళ సహా ఇద్దరు వ్యక్తులు నీటిలో మునిగి చనిపోయారు. షాజహాన్‌పూర్‌లోని నది నుండి మేకను రక్షించే ప్రయత్నంలో ఇద్దరు పిల్లలు మునిగిపోయారు. మరో నలుగురు పిల్లల్ని కాపాడినట్లు షాజహాన్ పూర్ ఎస్పీ తెలిపారు. మరోవైపు ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది.

## త్వరలో జనాభా లెక్కింపు .. కుల గణనపై ఇంకా తేలని నిర్ణయం



**న్యూఢిల్లీ- నవభూమి:** దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న జనాభా లెక్కల ప్రక్రియను త్వరలో చేపట్టనున్నారు.అయితే జనాభా లెక్కల సమయంలో కుల గణన(%ఝుర్వ జవఅంబం%) కూడా చేపట్టాలా వద్దా అన్న కోణంలో ఆలోచిస్తున్నారు. ప్రత్యేకంగా కులం కోసం ఓ కాలమ్‌ను ఉంచాలని భావిస్తున్నారు. 2020లో ప్రారంభం కావాల్సిన జనాభా లెక్కింపు ప్రక్రియ.. కోవిడ్ వల్ల ఆలస్యమైంది. జనాభాను లెక్కించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ ప్రక్రియను త్వరలో చేపడుతామని, దానికి సంబంధించిన ప్రకటన కూడా చేయనున్నట్లు తెలుస్తోంది. జనాభా లెక్కల క్వశ్చనేర్‌లో కులం కోసం ప్రత్యేక కాలమ్ ఉంచాలన్న దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కులం ప్రాతిపదికన లెక్కింపు చేపట్టాలని ఇటీవల విపక్షాలు బలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పార్టీలైన జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ ఆ డిమాండ్‌కు మద్దతు తెలిపాయి. 2029లో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా జనాభా లెక్కలు, కుల గణన ఆధారంగా అమలులోకి తీసుకురానున్నారు. రిజర్వ్ నియోజకవర్గాల గుర్తింపు ప్రక్రియలో కుల గణన కీలకం కానున్నది.

## కౌలు రైతులను విస్మరించిన కాషాయ సర్కార్ : పి.చిదంబరం

**న్యూఢిల్లీ- నవభూమి:** కౌలు రైతులను కాషాయ పాలకులు విస్మరించారని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పీ చిదంబరం ఆరోపించారు. పీఎం కిసాన్ యోజనను కౌలు రైతులకు వర్తింపచేయడం లేదని ఆరోపించారు. చిదంబరం సోమవారం చండీఘడ్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో మొత్తం సాగు భూమిలో 32 శాతం కౌలు రైతులు సాగుచేస్తున్నారని వివరించారు. రైతుల ప్రజాస్వామిక హక్కులను అణిచివేయడం బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేస్తోందని దుయ్యబట్టారు. ఇక గత పదేండ్లుగా హరియాణలో పాలక బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణ వితరణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాగా, హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని కేంద్ర మంత్రి, హరియాణ మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుకు ఏ పార్టీ ముందుకు రావడం లేదని చెప్పారు. రిజర్వేషన్లు, సిక్కులపై కాంగ్రెస్ నేతలు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.హరియాణ సీఎం నయబ్ సింగ్ సైనీ నేతృత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. హరియాణలోని ఝుజర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని పేర్కొన్నారు.

# కులగణనపై మోదీ సర్కార్ తీరును తప్పుపట్టిన రేణుక చౌదరి




**న్యూఢిల్లీ- నవభూమి:** కుల గణనపై మోదీ సర్కార్ ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి ప్రశ్నించారు. కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ దేశానికి దిక్సూచిగా నిలిచారని చెప్పారు. కుల గణన ఎందుకు చేపట్టాలనే దానిపై రాహుల్ సమగ్ర కారణాలతో వివరించారని గుర్తుచేశారు. రేణుక చౌదరి సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కుల గణన చేపట్టాలని దేశ ప్రజలంతా కోరుతున్నారని అన్నారు. కుల గణన నిర్వహించకుండా ప్రభుత్వాన్ని నిలువరిస్తున్న కారణాలేంటని ఆమె నిలదీశారు. కాషాయ పాలకులకు ఇష్టం ఉన్నా లేకున్నా కుల గణన జరుగుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇక, జన గణన నిర్వహించకపోవడం మోదీ ప్రభుత్వ బలహీనతను వెల్లడిస్తోందని కర్నాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే అంతకుముందు పేర్కొన్నారు. గణాంకాలు లేకపోవడంతో మోదీ ప్రభుత్వం విధాన వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని దుయ్యబట్టారు. ప్రియాంక్ ఖర్గే సోమవారం బెంగళూర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ఎన్డీయే అంటే నో డేటా అవైలబుల్ అని ఆయన అభివర్ణించారు. మరోవైపు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ బిట్టూ చేసిన వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు.బీజేపీ నేతలు చిత్తశుద్ధి కోల్పోయారని తాను భావిస్తున్నని చెప్పారు. రాహుల్ గాంధీకి వేర్పాటువాదులు, ఉగ్రవాదులే వత్తాసు పలుకుతారని బిట్టూ తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. తనకు తెలిసినంత వరకూ ఉగ్రవాదులు పార్లమెంట్ సభ్యులు కాలేరని అన్నారు. రాహుల్‌ను విమర్శించాలనుకునే వీరంతా తామే చెడుగా చిత్రీకరింపబడతారని వ్యాఖ్యానించారు. కాగా, అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తీవ్రంగా ఖండించారు.

# గతంలో దర్శన్ ఉన్న బెంగళూరు జైల్లో ఫోన్లు, కత్తులు, సిగరెట్లు లభ్యం..!



**న్యూఢిల్లీ- నవభూమి:** అభిమాని రేణుక స్వామి హత్య కేసులో విచారణ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న కన్నడ నటుడు దర్శన్ తూగుదీప)కు వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చిన బెంగళూరు జైలులో పోలీసులు తాజాగా సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో భారీగా ఫోన్లు, కత్తులు, సిగరెట్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఈ కేసులో దర్శన్ మొన్నటి వరకూ బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలు శిక్ష అనుభవించిన విషయం తెలిసిందే. విచారణ ఖైదీగా ఉన్న నటుడికి రాచమర్యాదలు లభిస్తున్నట్లు ఇటీవలే ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా బయటకు వచ్చాయి. జైలులోని రౌడీషీటర్లతో జల్సాగా టీ తాగుతూ, సిగరెట్ కాల్చుతూ ఆనందంగా గడుపుతున్నట్లు ఓ ఫొటో బయటపడింది. ఈ అంశం తీవ్ర వివాదాస్పదంగా మారడంతో అధికారులు అతడిని బళ్లారి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో తాజాగా బెంగళూరు జైల్లో అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో 15 మొబైల్ ఫోన్స్, రూ. 1.3 లక్షల విలువైన సామ్‌సంగ్ డివైజ్, మూడు మొబైల్ ఫోన్ ఛార్జర్లు, రెండు పెన్ డ్రైవ్‌లు, 7 ఎలక్ట్రిక్ స్టవ్‌లు, ఐదు కత్తులు, రూ. 36 వేల నగదు, సిగరెట్లు, బీడీలు, అగ్గిపెట్టెలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.
అందులో పవర్ కంట్రోల్ రూమ్ నుంచి రెండు ఎలక్ట్రిక్ స్టవ్‌లు, రూ. 11,800 నగదు, రెండు కత్తులు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బాత్‌రూమ్ పైపుల్లో ప్లాస్టిక్ కవర్లలో దాచి ఉంచిన 11 మొబైల్ ఫోన్లు, మూడు మొబైల్ ఛార్జర్లు, రెండు ఇయర్ బర్డ్స్, ఐదు ఎలక్ట్రిక్ స్టవ్‌లు, రూ. 24,300 నగదు, మూడు కత్తులు, పెన్ డ్రైవ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## ముంబై బ్రిడ్జ్‌పై ఢీకొన్న మెర్సిడీజ్, బీఎండబ్ల్యూ, వాగన్ ఆర్



**న్యూఢిల్లీ- నవభూమి:** ముంబైలోని సీ లింక్ బ్రిడ్జ్‌పై ఘోర ప్రమాదం జరిగింది. రెండు లగ్జరీ కార్లు.. మరో కారును ఢీకొన్నాయి బాంద్రా-వర్లీ మధ్య ఉన్న బ్రిడ్జ్‌పై ఈ ఘటన జరిగింది. ఆదివారం జరిగిన ప్రమాదం వల్ల.. ట్రాఫిక్ జామైంది. దేశంలో అత్యంత పొడువైన బ్రిడ్జ్ ఇదే. సీ లింక్ బ్రిడ్జ్‌పై వెళ్తున్న రెండు కార్లు వేగంగా ప్రయాణించాయి. అదుపు తప్పిన ఆ కార్లు వాగన్ ఆర్ కారును ఢీకొన్నాయి. ఆ కారులో నలుగురు ప్రయాణికులు ఉన్నారు. సీ లింక్‌పై వేగం పరిమితి గంటకు 80 కిలోమీటర్లు మాత్రమే. రెండు కార్లకు చెందిన డ్రైవర్లు తారిక్ చౌదరీ, షేబాజ్ ఖాన్‌లను ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ర్యాష్ డ్రైవింగ్ కేసును నమోదు చేశారు. మెర్సిడీజ్ బ్యానెట్ డ్యామేజ్ అయ్యింది. బీఎండబ్ల్యూ కారుకు వెనుక భాగంలో డ్యామేజ్ జరిగింది. రెండు లగ్జరీ కార్లు.. రెండు సంస్థలపై రిజిస్టర్ అయి ఉన్నాయి.

## రాజకీయాల్లోకి రావద్దని సూచించా..
# కేజ్రీవాల్ వినలేదు: అన్నా హజారే



**ముంబై: నవభూమి:** మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేస్తానన్న ప్రకటనపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు.రాజకీయాల్లోకి రావద్దని కేజ్రీవాల్‌కు తాను గతంలోనే సూచించినట్లు తెలిపారు. అయితే ఆయన తన మాట వినలేదని విమర్శించారు. 'రాజకీయాల్లోకి రావద్దని కేజ్రీవాల్‌కు ఇప్పటికే సలహా ఇచ్చా. సామాజిక సేవలోనే నిజమైన విలువ ఉంటుందని చాలాసార్లు వివరించా. కానీ ఆయన వినలేదు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రాకూడదని నేను మొదటి నుంచి చెబుతున్నా. ఆయన నా సలహాను పట్టించుకోకూడదని నిర్ణయించుకున్నాడు. ఇప్పుడు జరిగింది అనివార్యం. అరవింద్ కేజ్రీవాల్ మనసులో ఏం ఆలోచన ఉందో నాకు తెలియదు' అని మీడియాతో అన్నారు.కాగా, అన్నా హజారే గతంలో అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయన శిష్యుడిగా పేర్కొనే అరవింద్ కేజ్రీవాల్‌పై పలుసార్లు స్పందించారు. లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్ట్‌పైనా అన్నా హజారే అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఒకప్పుడు నాతో పనిచేసి మద్యానికి వ్యతిరేకంగా మాట్లాడిన అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడు మద్యం విధానాలను రూపొందించడంలో నిమగ్నం కావడంపై నేను తీవ్రంగా కలత చెందా. సొంత చర్యల పర్యవసానమే ఆయన అరెస్ట్' అని వ్యాఖ్యానించారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతల అసంబద్ధ వ్యాఖ్యలు : మనోహర్ లాల్ ఖట్టర్




**న్యూఢిల్లీ- నవభూమి:** హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని కేంద్ర మంత్రి, హరియాణ మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుకు ఏ పార్టీ ముందుకు రావడం లేదని చెప్పారు. రిజర్వేషన్లు, సిక్కులపై కాంగ్రెస్ నేతలు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. హరియాణ సీఎం నయబ్ సింగ్ సైనీ నేతృత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. హరియాణలోని ఝుజర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఆలోచనలు బట్టబయలయ్యాయని అన్నారు. విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆయనకు అలవాటుగా మారిందని మండిపడ్డారు.మరోవైపు రెండ్రోజుల్లో ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజ్రీవాల్ ప్రకటనపై ఖట్టర్ స్పందించారు. అవినీతి ఆరోపణల నుంచి బయటపడి స్వచ్ఛంగా ప్రజల ముందుకు రావాలని ఆయన కోరుకుంటున్నారని, కానీ కేజ్రీవాల్‌ను ప్రజలు ఆదరించరని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అరవింద్ కేజ్రీవాల్‌కు ఓటు వేయరని స్పష్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను ప్రజలు తిరస్కరిస్తారని ఆయన జోస్యం చెప్పారు.

# జనగణన చేపట్టకపోవడం మోదీ సర్కార్ బలహీనత : ప్రియాంక్ ఖర్గే




**న్యూఢిల్లీ- నవభూమి:** జన గణన నిర్వహించకపోవడం మోదీ ప్రభుత్వ బలహీనతను వెల్లడిస్తోందని కర్నాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే అన్నారు. గణాంకాలు లేకపోవడంతో మోదీ ప్రభుత్వం విధాన వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని దుయ్యబట్టారు. ప్రియాంక్ ఖర్గే సోమవారం బెంగళూర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్డీయే అంటే నో డేటా అవైలబుల్ అని ఆయన అభివర్ణించారు. మరోవైపు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ బిట్టూ చేసిన వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. బీజేపీ నేతలు చిత్తశుద్ధి కోల్పోయారని తాను భావిస్తున్నని చెప్పారు. రాహుల్ గాంధీకి వేర్పాటువాదులు, ఉగ్రవాదులే వత్తాసు పలుకుతారని బిట్టూ తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. తనకు తెలిసినంత వరకూ ఉగ్రవాదులు పార్లమెంట్ సభ్యులు కాలేరని అన్నారు. రాహుల్‌ను విమర్శించాలనుకునే వీరంతా తామే చెడుగా చిత్రీకరింపబడతారని వ్యాఖ్యానించారు. కాగా, అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తీవ్రంగా ఖండించారు.రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని అన్నారు. విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు.వేర్పాటువాదులు, బాంబులు, తుపాకీలు తయారుచేసేవారు, మోస్ట్ వాంటెడ్ పీపుల్ వంటి మారు మాత్రమే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. విమానాలు, రైళ్లు, రహదారులను తగులబెట్టే దేశ శత్రువులే రాహుల్‌ను సమర్ధిస్తారని వ్యాఖ్యానించారు. దేశానికి అతిపెద్ద శత్రువు, నెంబర్ వన్ టెర్రరిస్ట్‌ను ఎవరినైనా పట్టుకోవాలంటే అది రాహుల్ గాంధీ మాత్రమేనని మండిపడ్డారు.

## బారాముల్లా ఎన్‌కౌంటర్.. పారిపోతున్న టెర్రరిస్ట్‌పై సైన్యం తూటాల వర్షం.. డ్రోన్ ఫుటేజ్



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు ముందు జమ్మూ కశ్మీర్ బారాముల్లా లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన డ్రోన్ ఫుటేజ్ తాజాగా బయటకు వచ్చింది. బారాముల్లాలోని ఓ ఇంట్లో టెర్రరిస్ట్ నక్కి ఉన్నట్లు సమాచారం అందుకున్న సైన్యం ఆ ఇంటిని చుట్టుముట్టి.. బుల్లెట్ల వర్షం కురిపించింది.దీంతో అందులో దాక్కున్న టెర్రరిస్ట్ రైఫిల్ పట్టుకుని కాల్పులు జరుపుతూ ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ ఓ చోట కిందపడిపోయాడు. ఆ తర్వాత లేచి పక్కనే పొదల్లో గోడచాటునకు వెళ్లి దాక్కున్నాడు. సైన్యం ఆ గోడపై బుల్లెట్ల వర్షం కురిపించింది. అక్కడి నుంచి తెల్లని పొగ బయటకు రావడం వీడియోలో కనిపించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
మంగళవారం
17। సెప్టెంబర్। 2024



## వైద్యులను మరోసారి చర్చలకు ఆహ్వానించిన బెంగాల్ ప్రభుత్వం



**న్యూఢిల్లీ- నవభూమి:** ఆర్‌జీ కర్ దవాఖాన ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం అనంతరం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, జూనియర్ వైద్యుల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన కొనసాగుతున్నది. దీనికి తెర దించేందుకు బెంగాల్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే హత్యాచార ఘటనపై గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న వైద్యులను ప్రభుత్వం మరోసారి చర్చలకు ఆహ్వానించింది. చివరి ప్రయత్నంగా ఐదోసారి వైద్యులకు ఆహ్వానం పంపింది. కోల్‌కతా కాళీఘాట్‌లోని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నివాసంలో సాయంత్రం 5 గంటలకు డాక్టర్లను సమావేశానికి ఆహ్వానించింది. ఈ మేరకు బెంగాల్ చీఫ్ సెక్రటరీ వైద్యులకు లేఖ రాశారు. ఇదే చివరి ఆహ్వానం అని.. ఓపెన్ మైండ్‌తో చర్చలు జరిపేందుకు కలవాలని లేఖలో కోరారు.కాగా, ఇప్పటికే నాలుగుసార్లు వైద్యులను దీదీ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిన విషయం తెలిసిందే. అందుకు కొన్ని షరతులు కూడా పెట్టింది. 15 మంది వైద్యుల ప్రతినిధి బృందంతో చర్చలకు రావాలని ఆహ్వానించింది. అయితే, ఆందోళన చేస్తున్న వైద్యులతో జరిగే చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న వైద్యుల విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో దీదీతో భేటీకి వైద్యులు అంగీకరించలేదు. వైద్యులు పెట్టిన డిమాండ్లను బెంగాల్ ప్రభుత్వం నిర్దంద్వంగా తిరస్కరించడంతో వైద్యులు చర్చా వేదికకు రావడానికి తిరస్కరించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సీఎం మమతా బెనర్జీ ప్రజల కోసం తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు.

## ప్రపంచానికే చోదక శక్తి

భూగోళం సహా విశ్వవ్యాప్తంగా వెలుగులను ప్రసాదించే సూర్యుడు అందించే సౌరశక్తి విలువ అంచనాలకు అందనంత అతీతమైనది. సూర్యుడు ప్రపంచ జనాభాకు వెలుగుతోపాటు వ్యవసాయానికి ఊతమిస్తున్నాడు. సర్వజనాలకు ఆహారం, అనేక రూపాల్లో ఇంధనం అందిస్తూ జీవజాల మనుగడకు రక్షణగా నిలుస్తున్నాడు. అందుబాటులోఉన్న సౌరశక్తిని ఒడుపుగా వినియోగించుకుంటే అంతకంతకూ తరిగిపోతున్న సహజ వనరులకోసం మానవాళి అధైర్యపడాల్సిన పనే ఉండదు. సౌరశక్తిని సమర్థమంతంగా వినియోగించుకునే దిశగా ఇపుడిప్పుడే ప్రపంచ దేశాలు అడుగులు వేస్తుండటం శుభపరిణామం. సౌరశక్తిని ఒడిసిపట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రగతి దివిటీలను ప్రసరింపజేసే ప్రయత్నంలో భారతదేశం ముందు నిలుస్తుండటం గమనార్హం. మార్చి 11 నుంచి నాలుగు రోజులపాటు అంతర్జాతీయ సౌరశక్తి కూటమి (ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్- ఐఎస్ఏ) సమావేశాలు ప్రతిష్ఠాత్మకంగా తొలిసారి ఢిల్లీ వేదికగా భారత్ ఆతిథ్యంలో నిర్వహిస్తుండటం విశేషం!భూగోళంపై మానవుని అభివృద్ధి అవసరాలకు వనరులన్నీ ఆవిరి అవుతున్నాయి. సమాజం ప్రగతిబాట పట్టడంలో నీరు, గాలి, అడవులు, చమురు నిల్వలు, కొండలు అన్నీ హరించుకుపోతున్నాయి. విద్యుచ్ఛక్తి అందుబాటులోకి వచ్చాక వనరులపై ఒత్తిడి మరింతగా పెరిగింది. జల విద్యుత్‌కోసం అధిక మొత్తంలో జల వనరులు, థర్మల్ విద్యుత్ కోసం బొగ్గు నిక్షేపాల వినియోగం మితిమీరుతోంది. ఈ వనరుల విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి జనావళిని కాటేస్తోంది. ప్రమాదకరమైన అణువిద్యుత్ అందుబాటులోకి వచ్చింది. దానివల్ల విస్తరిస్తున్న రేడియో ధార్మికత కాలుష్యం ప్రపంచ దేశాలను భయపెడుతోంది. మరోపక్క వాహనాలు, శీతలీకరణ యంత్రాల వినియోగం పెచ్చరిల్లి విద్యుత్ వాడకం ఇంతలంతలవుతోంది. ఫలితంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తున్నాయి. ఈ సవాళ్లకు సరైన పరిష్కారమార్గం- సౌరశక్తి వినియోగం! ఈ సౌరశక్తిని సమర్థమంతంగా వినియోగించుకునేందుకు ఏర్పాటు అయిందే అంతర్జాతీయ సౌరశక్తి కూటమి (ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్- ఐఎస్ఏ). 2015లో వాతావరణ మార్పులపై జరిగిన పారిస్ ఒప్పందం తరవాత ఐఎస్ఏ కూటమి ఏర్పాటైంది. కూటమి ఆవిర్భావంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవ కనబరచారని చెప్పాలి. గతంలో మోదీ సౌరశక్తి సంపన్నంగా అందుబాటులోఉన్న దేశాలను 'సూర్యపుత్రులు'గా అభివర్ణించారు. ఐఎస్ఏ కూటమిలో ఇప్పటివరకు 121 దేశాలు సభ్యదేశాలుగా చేరాయి. సౌరశక్తిని సమస్త రంగాల్లో పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ప్రయోగాలను విస్తృతంగా చేయడం, ఈ విషయంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకొంటూ పరస్పరం సభ్యదేశాలు సహకరించుకోవాలనే ప్రధానలక్ష్యంతో ఈ కూటమి నడుస్తుంది. ఐఎస్ఏ కూటమి సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పాల్గొనేందుకు ప్రత్యేకంగా ఫ్రెంచ్ ప్రధాని ఇమాన్యుయెల్ మాక్రాన్ నాలుగురోజులపాటు భారత పర్యటనకు వచ్చారు. పరస్పర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా 2030 నాటికి సౌరశక్తి ఉత్పాదన రంగంలో లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులను సమీకరించాలనే బృహత్తర లక్ష్యంతో ఐఎస్ఏ కూటమి అడుగులు వేస్తోంది. భారత్‌లో జరుగుతున్న కూటమి సమావేశాల్లో ప్రపంచ దేశాలకు చెందిన ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు నాణ్యమైన సౌరశక్తి ఉత్పాదన అవకాశాలు, వ్యయ నియంత్రణ, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ లక్ష్యాలను సాధించడంలో అధిగమించాల్సిన సవాళ్లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.భానుడి నుంచి వెలువడే సూర్యకిరణాల శక్తి అపారం. మొత్తం ప్రపంచం ఒక ఏడాదిలో వినియోగించే శక్తి వనరులతో పోల్చి చూస్తే సూర్యుడి నుంచి వెలువడే ఓ గంట సౌరశక్తితో సమానం. అందుబాటులో ఉన్న వనరులు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడంలో భారత్ వెనకబడి ఉంది. సౌరశక్తి వినియోగంలో మాత్రం భారత్ మిగతా దేశాలకన్నా ఒక అడుగు ముందే ఉంటోంది. నరేంద్ర మోదీ ఎన్‌డీఏ పగ్గాలు చేపట్టాక సౌరశక్తి వినియోగంలో విప్లవాత్మకమైన పురోగతి కనిపిస్తోంది. సౌరశక్తిని ఒడిసిపట్టడం ద్వారా ఉత్పాదన, వినియోగంలో చైనా, అమెరికా, జపాన్ వంటి దేశాలతో మనదేశం పోటీ పడుతోంది. ప్రస్తుతం భారత్ సౌరశక్తి ఉత్పాదన సామర్థ్యం 12.4 గిగావాట్లు. ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధాశక్తుల కారణంగా గడచిన నాలుగేళ్లుగా ఏటేటా సౌరశక్తి ఉత్పాదన సామర్థ్యం రెట్టింపవుతోంది. 2022నాటికి వంద గిగావాట్ల ఉత్పాదన సాధించాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వివిధ రాష్ట్రాలూ సౌరశక్తి ఉత్పాదన, వినియోగంలో పోటీ పడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సౌరవిద్యుత్ రంగంలో మరో 1000 మెగావాట్లు ఉత్పత్తి చేసే ప్రణాళిక అమలుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో రూ.30వేలకోట్లతో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. ఈ మూడు జిల్లాల్లోనే నాలుగు వేల మెగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. వివిధ రాష్ట్రాల్లో రూఫ్‌టాప్ (పైకప్పు) విద్యుత్ ఉత్పత్తిపై ప్రజలు సైతం ఆసక్తి కనబరుస్తుండటంతో వారికి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సౌరశక్తి వినియోగంలో పోటీ పడుతున్నాయి. వినూత్న ఆవిష్కరణలతో కొత్త దారులను పరుస్తున్నాయి. మారుమూల పల్లెలకు వెలుగులు ప్రసరింపజేయడం దగ్గరనుంచి రవాణా వాహనాలు, ఓడలు, విమానయానం వరకూ అన్నింటా సౌరశక్తి వాడకం విస్తృతం చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపకరిస్తోంది. ఆస్ట్రేలియాలో సౌరశక్తితో నడిచే కార్లకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించారు. స్విట్జర్లాండ్‌లో సౌరశక్తితో నడిచే విమానాన్ని అక్కడి శాస్త్రవేత్తలు రూపొందించారు. సౌరశక్తి వినియోగంపై ప్రచారం కోసం ఈ విమానం ఇప్పటికే ప్రపంచ దేశాలను చుట్టివచ్చింది. మన దేశంలోని కేరళలో నిరుడు ఆదిత్య పేరుతో సౌరశక్తితో నడిచే బోట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. తూర్పు, పశ్చిమ కనుమలు, మధ్య భారతం, ఈశాన్య ప్రాంత కొండలు కోనల్లోని వేలాది గ్రామాల్లో విద్యుచ్ఛక్తి అందుబాటులో లేకపోవడంతో వెనకబాటుతో అవి మగ్గిపోతున్నాయి. రమారమి 20 కోట్ల భారత జనాభాకు పూర్తిస్థాయిలో విద్యుత్ వనరులు అందుబాటులోకి రాకపోవడంవల్ల అన్నింటా వెనకబాటు ప్రస్ఫుటమవుతోంది. సౌరశక్తి వినియోగం విస్తృతం అవ్వడం ద్వారా ఈ ప్రాంతాల ప్రజల జీవన శైలిలో క్రమేణా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. సౌరశక్తితో పనిచేసే లాంతర్లు, వంట పొయ్యిలు, నీటి శుద్ధి యంత్రాలు, పంపుసెట్లు, వైద్యశాలల్లో శీతల యంత్రాలు, శస్త్ర చికిత్సకు వినియోగించే పనిముట్లు, వైద్య పరికరాలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చాయి.

# ఆర్థిక పతనంలో పాలస్తీనా!!!



ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి (యుయన్ సిటిఎడి) నివేదిక వివరించింది. ఆర్థిక పతనం, పేదరికం, నిరుద్యోగం, ఆర్థికఒత్తిడి, అంతర్జాతీయ జోక్యాల గురించి తెలిపింది.

**గాజాలో ఆర్థిక పతనం:**

7 అక్టోబర్ 2023 హమాస్ దాడుల అనంతరం గాజాలో ఇజ్రాయెల్ సైనికచర్య చేపట్టింది.

గతంలో జరిగిన అన్ని సైనిక ఘర్షణల ప్రభావాల కంటే ఈ ఆర్థిక విధ్వంసం అధిగమించింది. గాజా ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన క్షీణతను చవిచూస్తోంది. 2024 ప్రారంభంలో గాజా వ్యవసాయ రంగం 80% నుండి 96% వరకు క్షీణించింది. నీటిపారుదల వ్యవస్థలు, పశుసంపద, పంట పొలాలు, తోటలు, వ్యవసాయ యంత్రాలు, ఆహారనిల్వ సౌకర్యాలతో సహా ఈ ప్రాంత ఆహార ఉత్పత్తి సామర్థ్యాన్ని కుంగదీసింది. ఇప్పటికే ఉన్న అధికస్థాయి ఆహార అభద్రతను ఇది మరింత దిగజార్చింది. ఈ విధ్వంసం ప్రైవేట్ రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసింది. గాజా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన 82% వ్యాపారాలు దెబ్బతిన్నాయి.

తగ్గిన జిడిపి:






2023 మొదటి త్రైమాసికంలో 695.9 గా ఉన్న జిడిపి 2024 వచ్చేసరికి 92.2 కి పడిపోయింది. చివరి త్రైమాసికంలో జిడిపి 81% క్షీణించింది. సంవత్సరం మొత్తానికి 22% జిడిపి తగ్గింది. 2024 మధ్య నాటికి గాజా ఆర్థిక వ్యవస్థ 2022 స్థాయిలో ఆరవ వంతు కంటే తక్కువకు తగ్గిపోయింది. విధ్వంసం వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం వరకు విస్తరించింది. వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్ తన ఆక్రమిత ప్రాంతాలను విస్తరించింది. భూకబ్జాలు, పాలస్తీనా నిర్మాణాల కూల్చివేత, స్థిరనివాసులపై హింస పెరగడం వంటి అంశాలను ఈ నివేదిక నొక్కిచెప్పింది. తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80% వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేసాయి. 2023 మొదటి మూడు త్రైమాసికాలలో వెస్ట్ బ్యాంక్ జిడిపిలో 4% వృద్ధి నమోదు చేయగా, నాల్గవ త్రైమాసికం వచ్చేసరికి 19% తగ్గి మొత్తం వార్షిక జిడిపి 1.9% క్షీణించింది.

**పెరిగిన పేదరికం నిరుద్యోగం:**

పేదరికం, నిరుద్యోగం గాజా,వెస్ట్ బ్యాంక్‌ను తాకింది. ఈ సంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది. పాలస్తీనా కుటుంబాల ఆర్థికస్థితి తీవ్రంగా దెబ్బతీసింది. సామాజిక కష్టాలను మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2024 నాటికి గాజాలో సుమారు 2,01,000 ఉద్యోగాలు పోయాయి. నిరుద్యోగిత రేటు 12.9% నుండి 32%కి పెరిగింది. ఈ ఉద్యోగ నష్టాల ఫలితంగా రోజువారీ కార్మిక ఆదాయ నష్టం 25.5 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. 2022 నాటికి పాలస్తీనియన్ జనాభాలో 1.84 మిలియన్ల మంది ఆహార అభద్రతలో ఉన్నారు. అక్టోబర్ 2023కి ముందుగాజా జనాభాలో 80% మంది అంతర్జాతీయ సహాయంపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం పేదరికం గాజా మొత్తం జనాభాను ప్రభావితం చేస్తుంది. పేదరికం వెస్ట్ బ్యాంక్‌లో వేగంగా పెరుగుతోంది. వెస్ట్ బ్యాంక్‌లో 3,06,000 ఉద్యోగాలు కోల్పోయాయి. వెస్ట్ బ్యాంక్‌లో 2023లో 14%గా ఉన్న నిరుద్యోగం 2024 నాటికి 35.1% కి పెరిగింది. పాలస్తీనా ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం నెమ్మదించిన జిడిపి కారణంగా క్షీణించింది. 2023లో అంతర్జాతీయ దాతల మద్దతు జిడిపిలో కేవలం 2%కి సమానమైన 358 మిలియన్ల డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ మొత్తం 2023లో పాలస్తీనా జిడిపిలో 8.1%కి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గణనీయమైన బడ్జెట్ లోటుకు దారితీసింది. ఈ ఆర్థిక సవాళ్లు ఉద్యోగుల జీతాలు, ఆరోగ్య సంరక్షణ , విద్య వంటి కీలకమైన ప్రజా సేవలను నిర్వహించడానికి ఆటంకం కలిగించాయి. ఈ పరిస్థితి అప్పుల పెరుగుదలకు కారణమైంది. పేదలకు సామాజిక ఆర్థికబదిలీలు తగ్గాయి. నవంబర్ 2021 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పాక్షిక జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు.

**అంతర్జాతీయ జోక్యం అవసరం:**

ఆర్థిక పతనాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని పరిష్కరించడానికి, శాశ్వత శాంతి అభివృద్ధికి పునాది వేయడానికి అంతర్జాతీయ సమాజ జోక్యం అవసరం. ఆక్రమిత పాలస్తీనా భూభాగం కోసం సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ సహాయం మద్దతును పెంచడం, నిలిపివేసిన ఆదాయాల విడుదల, గాజాపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి తక్షణ చర్యలు అవసరం.

*జనక మోహన రావు దుంగ*
*ఫోన్: 8247045230*

# వణుకుతున్న నగరాలకు ఊరట ఎప్పుడు?

ఇప్పుడు దేశంలో వర్షం హోరు తప్ప మరేదీ వినపడడం లేదు. ఉదయం, రాత్రీ అన్న తేడా లేకుండా వర్షం కురుస్తున్న చప్పుడు వినపడుతోంది. ఆకాశంలో దట్టంగా అలముకున్న మేఘాలను చూస్తే భయం వేస్తోంది. దేశమంతా చిరపుంజీగా మారిందా అన్న అనుమానం వేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతో సహా ఇవాళ అనేక నగరాలలో వర్షాల వల్ల నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. రోడ్లను దాటి, సందుగొందులను చుట్టి ఇళ్లలోకి వస్తోంది. భవనాల నేలమాళిగలలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. చెట్లు నేల కూలి నిస్సహాయంగా చూస్తున్నాయి. యమునా పరివాహక ప్రాంతాల్లో ఉన్న దిక్కుమొక్కులేని జనం ఫుట్‌పాత్‌లపైకి వచ్చి టెంట్లలో తలదాచుకుంటున్నారు. గత నెల ఢిల్లీలోని రాజేంద్రనగర్‌లో ఒక ఐఏఎస్ కోచింగ్ సంస్థ అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీలోకి నీరు ప్రవహించి ముగ్గురు విద్యార్థులుబీ ఒక పార్క్‌లో వాననీటిలో మునిగి ఒక ఏడేళ్ల బాలుడు మరణించారు. కేరళలోని వయనాడుతో ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిషా, గుజరాత్, హర్యానా, బిహార్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవాలోని అనేక ప్రాంతాల్లో ఎందరో కుండపోత వర్షాలు, పెను వరదలకు గురై మరణించారు. అనేక చోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. ఫలితంగా ఎన్నో కుటుంబాలవారు తమ ఆప్తులను కోల్పోవడం జరిగింది. విజయవాడలో గత రెండు దశాబ్దాల్లో ఏనాడూ లేనంతగా సంభవించిన వర్షాలు, వరదలు అల్లకల్లోలం సృష్టించాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే దేశంలో రాజస్థాన్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో మహిళలు తాగు నీటికోసం మైళ్ళకొద్దీ నడవాల్సిన పరిస్థితి ఇప్పటికీ ఉన్నది! దేశవ్యాప్తంగా 60 కోట్లమంది తీవ్ర నీటి ఎద్దడికి గురవుతున్నారని, స్వచ్ఛమైన నీరు లభించనందువల్ల ఏటా 2 లక్షలమంది మరణిస్తున్నారని, దేశంలో 70 శాతం నీరు కలుషితమైందని సౌత్ ఆసియా ఫోరమ్ వెల్లడించింది. యేల్ యూనివర్సిటీ 2022లో చేసిన అధ్యయనంలో కలుషితమైన తాగునీటిపై నిర్ణయించిన సూచికలో 200 దేశాల్లో భారత్ 141వ స్థానంలో ఉన్నది. '%ఝేవతీ, ఝేవతీ వజవతీఎ ఎఞ్హవతీవ ఎబ్ అశ్ ఖ ఎతీశీజూ్‌శీ ఎతీఱఅఎ%' (ఎక్కడ చూసినా నీరే కాని చుక్క నీరు త్రాగలేము) అని ఒకప్పుడు సముద్రం గురించి మాట్లాడుకునేవారం. ఇప్పుడు ఆ సముద్రం మన వీధుల్లోకే వచ్చింది. జగత్తు అంతా జల ప్రళయం ఏర్పడితే దేవుడు ఒక పడవను పంపించి అందర్నీ కాపాడాడని బైబిల్‌లో ఒక కథనం ఉంది. ఇప్పుడు మనం రోజూ తిరిగే రోడ్లే నదులుగా మారినప్పుడు, నీటిలో ఇరుక్కుని కొట్టుకుపోతునప్పుడు ఎందరో మానవ దేవుళ్లు కాపాడాల్సి వస్తోంది.మరో వారం రోజులు దేశమంతా ఇలాగే వర్షాలు కురుస్తాయని, ఒక చోట తగ్గినా మరో చోట వానలు ఆగవని ఢిల్లీలోని ఐఎండి అధికారులు చెబుతున్నారు. ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కనీసం 15 జిల్లాల్లో పరిస్థితి ఘోరంగా ఉన్నది జామ్‌నగర్ నగరంలో వర్షాలు కురిసిన తర్వాత వీధులన్నీ భారీ చెత్తతో నిండిపోయాయి. వాటిని తొలగించేందుకు అధికారులు రాత్రింబవళ్లు పనిచేయాల్సి వచ్చింది. కచ్ ప్రాంతంలో పరిస్థితి పునరుద్ధరించడం ప్రభుత్వానికి తలకు మించిన పని అయింది. ముఖ్యంగా వడోదరా నగరంలో ఆగస్టు 26 నుంచి 12 రోజుల పాటు వర్షాలు కురిశాయి, వరదలు ముంచెత్తాయి. అజ్వా రిజర్వాయర్ నుంచి విశ్వామిత్రి నదికి నీరు వదలడంతో అనేక లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లు మునిగిపోయాయి. అపార్ట్ మెంట్లలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. వరద నీళ్లలో మొసళ్లు కూడా దర్శనమిస్తున్నాయి! వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఎన్ని ఆహారపొట్లాలు సరఫరా చేసినా సరిపోవడం లేదు. మృత్యుభయంతో వణికిపోతున్న ప్రజలు బీజేపీ నేతలు కనపడితే మండిపడుతున్నారు. విజయవాడలో చంద్రబాబునాయుడు, ఇతర నేతలు ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంటే గుజరాత్‌లో నేతలు కనీసం ప్రజల వద్దకు వెళ్లేందుకు సాహసించలేకపోతున్నారు.నిజానికి నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయిన తొలి రోజుల్లో ఎండిపోయిన సబర్మతీ నదీతలంపై పిల్లలు క్రికెట్ ఆడుతుంటే చూశారు. ఎక్కడికక్కడ ఆక్రమణలు జరగడం, పారిశ్రామిక కాలుష్య పదార్థాలు వదలడంతో అసలు ఆ నది అనేదే ఒకటున్నదన్న విషయం జనం మరిచిపోయారు. సర్దార్ సరోవర్ ఆనకట్ట ఎత్తు పెంచడం ద్వారా నీటి నిల్వను పెంచి కాలువల ద్వారా సబర్మతీ నదిలోకి నీరు మళ్లించారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలకు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సబర్మతీ నది కోసమే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒకవైపు పాదచారులు, సైక్లిస్టులు వెళ్లేందుకు రహదారులు ఏర్పరిచారు. మరో వైపు విద్యాసంస్థలు, విహార స్థలాలు, వాణిజ్య సముదాయాలను నిర్మించారు. మరి ఇవే నిర్మాణ కార్యక్రమాలను వడోదరాలో ఎందుకు ఆయన చేపట్టలేకపోయారు?తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విశృంఖలమైన పట్టణ అభివృద్ధి, అస్తవ్యస్తమైన డ్రైనేజి వ్యవస్థ కారణంగానే ఈ వరదలు సంభవించాయని గాంధీనగర్ లోని ఐఐటీ పరిశోధకులు తేల్చారు. మరి స్మార్ట్ సిటీల గురించి ప్రచారం చేసిన మోదీ తాను ముఖ్యమంత్రిగా ఉన్న 13 ఏళ్లలో స్వంత రాష్ట్రంలో నగరాలను ప్రజావసరాలకు తగ్గట్లుగా ఎందుకు తీర్చిదిద్దలేకపోయారు? మోదీ ప్రధాని అయ్యాక గంగానది ప్రక్షాళనకోసం నమామి గంగే ప్రాజెక్టును ప్రారంభించారు. కాని హరిద్వార్‌తో సహా చాలా చోట్ల ఇంకా ఘాట్‌ల వద్ద చెత్తాచెదారం పేరుకుని ఉన్నది. కాన్పూర్‌లో గంగానదిలో దురాక్రమణలు జరగడం, ప్రక్షాళన సరిగా లేకపోవడంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది.అసలు స్మార్ట్ సిటీ అంటే ఏమిటి? రహదారులు, భవనాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు, మెట్రో రైలు మార్గాలు నిర్మించడమా? హైదరాబాద్‌లో జరిగినట్లు రియల్ ఎస్టేట్, కాంట్రాక్టర్ల స్వార్థాలకు అప్పజెప్పడమా? నదులను, చెరువులను నాశనం చేయడమా? పర్యావరణాన్ని కాలరాయడమా? మన సహజవనరులు, మన మానవవనరులు, మన చారిత్రక వారసత్వ సంపదను దృష్టిలో ఉంచుకోకుండా పైకి కళ్లకు జిగేలుమనిపించే ఎన్ని అందమైన నగరాలను నిర్మించినా అవి ఆధునిక సమాధులుగా మారతాయే కాని జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించలేవు. మరే దేశంలోనైనా కొల్లేరు వంటి సరస్సు ఉంటే గొప్ప పక్షుల అధ్యయన కేంద్రంగా, పర్యాటన స్థలంగా అభివృద్ధి చేసి ఉపాధి కల్పించేవారని ప్రముఖ పర్యావరణవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత తల్లావఝుల పతంజలి శాస్త్రి రాశారు. ఆ కొల్లేరు దురాక్రమణల దుష్ఫలితాలు కూడా ఈ వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు.మోదీ ప్రధాని అయ్యాక కొత్త విద్యుత్ చట్టాలను ప్రవేశపెట్టారు. అయితే అన్ని రాష్ట్రాల్లో నదులు, చెరువుల భూములను దురాక్రమించే వారి ఆటకట్టించేందుకు కేంద్ర స్థాయిలో ఒక చట్టాన్ని ఎందుకు తీసుకురాలేకపోయారు? అటువంటి చట్టాన్ని ఒకదాన్ని ప్రవేశపెట్టి ఉన్నట్టయితే ఇవాళ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా అన్న సంస్థను రంగంలోకి దించాల్సిన అవసరం ఉండేది కాదు. నాడు ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు కాంగ్రెస్ విధానాలు నిర్దేశించిన ప్రకారమే భూసంస్కరణలను అమలు చేశారు. దీని ఫలితంగా పీవీకి పదవీ ముప్పు ఏర్పడింది. అయితే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆయనను పదవి కోల్పోకుండా కాపాడలేకపోయారు. ఇవాళ కొందరు కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వద్దకు వెళ్లి హైడ్రాపై మొరపెట్టుకున్నా వారు పట్టించుకోకుండా రేవంత్‌నే బలపరచడం, ఆయన వివరణతో ఏకీభవించడం ఒక కీలక పరిణామం.'మూసీ నది ఒడ్డున నిలబడి చూస్తుంటే కోటలు, గోడలు, బురుజులు, ఒక పక్క బేగం బజారు, చక్కటి చెట్లు, ఎంతో మనోజ్ఞమైన దృశ్యాలు. నదిలో పలువురు స్నానం చేస్తున్నారు. చెలమలు త్రవ్వి నీరు తీసుకుని వెళుతున్నారు. మీర్ ఆలం చెరువు ఎంతో విశాలంగా ఆకట్టుకుంటోంది..' అని 1860లో నైజాం రాజ్యంలో పనిచేసిన మెడోస్ టైలర్ తన ఆత్మకథలో రాశారు. (ప్రముఖ జర్నలిస్టు జి. కృష్ణ ఈ ఆత్మకథను తెలుగులో అనువదించారు). 1908లో మూసీకి పెద్ద ఎత్తున వరదలు వచ్చి నగరం బాగా దెబ్బతిన్నది. అఫ్జల్‌గంజ్ లోనే 11 అడుగుల ఎత్తుకు నీరు చేరుకుంది. దీనితో నిజాం ఒక ట్రస్టు నేర్పాటు చేసి, ప్రముఖ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఉపయోగించుకున్నారు. ఆ తర్వాతే ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లను నిర్మించారు. వీటి వల్ల నగరానికి తాగునీరు పుష్కలంగా లభించేది. 'హైదరాబాద్‌ను ప్రతి ముఖ్యమంత్రీ ఏదో రకంగా తన ముద్ర పడేలా అభివృద్ధి పరిచారు. మరి మీ బ్రాండ్ ఏమి చూపించబోతున్నారు..?' అని ఇటీవల ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అడిగాను. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధిపరుస్తానని ఆయన చెప్పారు. అది నిజంగా జరిగినప్పుడే మెడోస్ టైలర్ తన ఆత్మకథలో వర్ణించినట్లు మూసీనదికి పూర్వవైభవం లభిస్తుంది.

ఏమైనా అసాధారణ వర్షం కురిసినప్పుడు, వాతావరణ శాఖ ఎంత హెచ్చరించినా మన ప్రభుత్వాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేని స్థితి కనపడుతోంది. విజయవాడ, జైపూర్, చండీగఢ్, గురుగ్రామ్, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలను వర్షాల ముంచెత్తిన తీరు మన ప్రభుత్వాల సమర్థ సమాయత్తతను ప్రశ్నార్థకం చేస్తోంది. బయటకు రావద్దని, అప్రమత్తంగా ఉండాలని చెప్పడం, జనాన్ని మరో చోటకు తరలించడం, ఆహార పొట్లాల సరఫరా చేయడం ప్రభుత్వానికి అలవాటైంది. కాని వరదలు తగ్గిన తర్వాతనైనా భావి అవసరాల దృష్టిలో మౌలిక సదుపాయాలను కల్పించడం, నగరాలను విస్తరించడం అవసరం. విశ్వనగరాలు, వికసిత్ భారత్‌లు ఏర్పరుస్తామన్న మన నేతలకు ఈ వర్షాలు, వరదలు ఎన్నో గుణపాఠాలు నేర్పాయనడంలో సందేహం లేదు.

# తిలతర్పణపురి నరముఖి గణపతి





'తొండము నేకదంతమును...' అని ఆ ఆలయంలో గణేశుణ్ణి ప్రార్థించాలంటే కాస్త ఆలోచించాల్సిందే. ఎందుకంటే అక్కడ గణపతి తొండం, దంతం లేకుండా... నరముఖంతో దర్శనమిస్తాడు. ఈ ఆలయం తమిళనాడులోని పూన్‌తోట్టమ్ సమీపంలోని తిలతర్పణపురిలో (ప్రస్తుతం శీతలపతి గ్రామంలో) ఉంది. గణపతి గజముఖుడిగా కాకుండా... మానవ ముఖంతో కనిపించే ఆలయం ఇదొక్కటేనంటారు. దీనికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన కథను స్థలపురాణం చెబుతోంది.

నలుగుపిండితో పార్వతీదేవి ఒక బొమ్మను తయారు చేసి, దానికి ప్రాణం పోసింది. ద్వారానికి ఆ బాలుణ్ణి కాపలాగా పెట్టి స్నానానికి వెళ్ళింది. అంతలో శివుడు అక్కడికి వచ్చాడు. ఆయనను లోపలికి వెళ్ళకుండా ఆ బాలుడు అడ్డుకున్నాడు. దాంతో శివుడు ఆగ్రహించి... ఆ బాలుడి తలను ఖండించాడు. తరువాత పార్వతీ దేవి ద్వారా ఆ బాలుడి గురించి తెలుసుకొని... ఏనుగు శిరస్సును ఆ బాలుడి తలకు అతికించాడు. ఆ గజాననుడు తదనంతరం గణాధిపతి అయ్యాడు. తదనంతర కాలంలో... మునుల కోరిక మేరకు తిలతర్పణపురిలో ముక్తీశ్వరుడిగా శివుడు, స్వర్ణవల్లిగా పార్వతీదేవి కొలువయ్యారు. వినాయకుడు... గజముఖుడు కావడానికి ముందున్న రూపాన్ని చూడాలని శివుణ్ణి పార్వతి కోరగా... ఆయన అనుగ్రహించాడు. దానితో మానవ ముఖంతో గణేశుడు ఇక్కడ వెలిశాడు. పూర్వరూపంతో కనిపించే గణపతి కాబట్టి ఆయనను 'ఆది వినాయకర్' అంటారు. వాస్తవానికి ఈ ఆలయంలో ప్రధాన దైవం ముక్తీశ్వరుడు. కానీ ఇది 'నర గణపతి ఆలయం'గానే ప్రసిద్ధి చెందింది. ముక్తీశ్వరుడు, ఆయన దేవేరి స్వర్ణవల్లి, నర గణపతితోపాటు ఈ ఆలయంలో సూర్య, చంద్రుల విగ్రహాలు కూడా పూజలు అందుకుంటున్నాయి.

## సరైన నిద్ర లేకపోతే, నిద్రమాత్రల జోలికిపోకుండా ఇలా చేయండి..!



ప్రశాంతమైన నిద్ర రోజును ఉత్సాహంగా మారుస్తుంది. రాత్రి నిద్రపోవడం కష్టంగా మారడం, తరచుగా నిద్ర నుంచి మేల్కొవడం నిద్రపోవడాన్ని కష్టంగా మారుస్తుంది. నిద్ర గురించి నిద్రమాత్రలు వాడుతుంటారు. నిద్ర సరిగా పట్టకపోవడం అనేది చిన్న సమస్య కాదు. బలవంతంగా నిద్రపోవడం మరిన్ని ఆరోగ్య సమస్యలను తెస్తుంది. ఒక్కరోజు సరిగా నిద్రలేకపోతే రోజంతా డల్‌గా అనిపిస్తుంది. నిద్రలేమి సమస్య వరుసగా ఉన్నట్లయితే మందులు కాకుండా వేరే మార్గాలను తెలుసుకుందాం.నిద్రలేమికి కారణమయ్యే కారణాలు దాని రకాలను బట్టి మారుతూ ఉంటుంది.

తాత్కాలిక నిద్రలేమి.. ఒక నెల కంటే తక్కువ ఉంటుంది.

తీవ్రమైన నిద్రలేమి.. ఒకటి నుంచి ఆరు నెలల మధ్య ఉంటుంది.

దీర్ఘకాలిక నిద్రలేమి.. ఆరునెలల కంటే ఎక్కువ ఉంటుంది.

**నిద్రలేమికి కారణాలు ఏమిటి?**

1. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. నిద్రలేమికి కారణం అవుతాయి.
2. సరైన నిద్ర కోసం షెడ్యూల్ వేసుకోవాలి. ఆలస్యంగా నిద్రపోవడం, దిన చర్య సరిగా ఉండకపోవడం, పగటి పూట అతిగా నిద్రపోవడం నిద్ర చక్రానికి భంగం కలిగిస్తాయి.
3. దీర్ఘకాలిక నొప్పి, ఆస్తమా, కీళ్లనొప్పులు, అలర్జీలు, జీర్ణకోశ సమస్యలు, నరాల సంబంధిత రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యత వంటివి నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

# ఆమె జీవితం పాఠమైంది



ధనుజ కుమారి... చదివింది తొమ్మిదో తరగతే. కానీ డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆమె జీవితం ఇప్పుడు పాఠ్యగ్రంథం. ఈ పారిశుధ్య కార్మికురాలు... ఒక మురికివాడతో పెనవేసుకున్న తన జీవితాన్ని అక్షరబద్ధం చేశారు.




ఆమె జీవితం పాఠమైంది

ధనుజ కుమారి... చదివింది తొమ్మిదో తరగతే.

కానీ డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆమె జీవితం ఇప్పుడు పాఠ్యగ్రంథం.

ఈ పారిశుధ్య కార్మికురాలు... ఒక మురికివాడతో పెనవేసుకున్న తన జీవితాన్ని అక్షరబద్ధం చేశారు.

పేదరికం, వివక్షల మధ్య నలిగిపోతున్న జనం వేదనను **తన గొంతుతో చాటిచెబుతున్నారు.**

"తిరువనంతపురం రాజ్‌భవన్. రోజూ నా వృత్తిలో భాగంగా ఆ పక్కనుంచే వెళ్తాను. కానీ ఈ ఏడాది ఆగస్టు పదిహేనో తేదీన... మొదటిసారిగా ఆ భవనంలోకి... ప్రత్యేక అతిథిగా, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆహ్వానంతో అడుగుపెట్టాను. నేను, నా కుటుంబ సభ్యులు లోపలికి వెళ్ళగానే... గవర్నర్ నవ్వుతూ పలకరించారు. మా యోగక్షేమాలు తెలుసుకున్నారు. "మీరు శక్తిమంతమైన మహిళ' అంటూ నన్ను ప్రశంసించారు. సమాజంలో చాలామంది తోటి మనిషిగానైనా పరిగణించని నాకు... ఇంతకన్నా గొప్ప గౌరవం ఏముంటుంది? గవర్నర్ ఎదుట నా భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయాను. ఒక్కసారిగా నా జీవితమంతా కళ్ళముందు కదిలింది.

**ప్రతిరోజూ పోరాటమే...**

మాది తిరువనంతపురంలోని చెంగల్‌చూలా (ప్రస్తుతం రాజాజీనగర్) మురికివాడ. నిమ్నకులానికి చెందిన కుటుంబంలో పుట్టాను. తీవ్రమైన పేదరికంలో నా బాల్యం సాగింది. రెసిడెన్షియల్ స్కూళ్ళలో తొమ్మిదో తరగతి వరకూ చదివాను. ఒకసారి డైరీ గురించి క్లాసులో మా టీచర్ చెప్పారు. 'నేను కూడా రాస్తే బాగుంటుంది కదా?' అనుకున్నాను. కొన్నాళ్ళపాటు నా దినచర్యను అందుబాటులో ఉన్న కాగితాల మీద రాసుకొనేదాన్ని. వాటిని ఏం చెయ్యాలో నాకు తెలీదు. అందుకే కొన్నాళ్ళకు చింపి పారేసేదాన్ని. అయితే భావాలను కాగితం మీద పెట్టడం మాత్రం అలవాటయింది. ఇంట్లో పరిస్థితుల వల్ల చదువు ఆపేశాను. పద్నాలుగేళ్ళ వయసులో పెళ్ళయింది. నా భర్త సతీశ్ వాద్య కళాకారుడు. చెంగల్‌చూలాలోనే మా కాపురం. నా భర్తకు వచ్చే ఆదాయం చాలేది కాదు. నేను కూడా చిన్న చిన్న పనులు చేస్తూ ఉండేదాన్ని. తరువాత మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలుగా చేరాను. కూలీ నాలీ చేసుకొనే వారు ఎక్కువగా ఉండే మా మురికివాడ ఒకప్పుడు నేర కార్యకలాపాలకు పేరు పడింది. అక్కడ జీవితం ప్రతిరోజూ పోరాటమే. కులం, రంగు, మతం... ఇలా ప్రతి విషయంలోనూ మేము వివక్ష ఎదుర్కొంటూనే ఉంటాం. ఇప్పుడు నాకు 48 ఏళ్ళు. నా కళ్ళముందు తిరువనంతపురం ఎంతో మారింది. ఎన్నో ఆధునిక సౌకర్యాలు వచ్చాయి. కానీ చెంగల్‌చూలా మాత్రం అలాగే ఉంది. రీసెర్చ్ పేరుతో, ప్రాజెక్టుల పేరుతో మా ప్రాంతానికి ఎందరో వస్తూ పోతూ ఉంటారు. కానీ ఎలాంటి ప్రగతీ ఉండదు. ఇది సహజంగానే మాకు ఆగ్రహం కలిగిస్తుంది. కానీ మా ఆవేదననైనా, ఆగ్రహాన్నైనా వ్యక్తం చేసే అవకాశాలు చాలా తక్కువ. అయితే అలాంటి ఒక అవకాశం నాకు ఊహించని విధంగా దొరికింది.

చర్చ కోసం, మార్పు కోసం...

ఎప్పుడూ వార్తల్లో ఉండే చెంగల్‌చూలాలో కొన్నేళ్ళ క్రితం రైటర్స్ మీట్ జరిగింది. స్థానికులను కూడా మాట్లాడాలని ఆహ్వానించారు. నేను కూడా మా పరిస్థితుల గురించి చెప్పాను. సమావేశం పూర్తయ్యాక... రచయిత సత్యన్ నన్ను పిలిచారు. "మీ మాటల్లో కోపం ఉంది. దాన్ని అక్షరాల్లో పెడితే బాగుంటుంది. ఇక్కడి మీ జీవితానుభవాల గురించి ఒక పుస్తకం రాయండి. మిగిలిన ప్రాంతాలవారు ఈ కాలనీ గురించి చదివినప్పుడు... అది సామాజికమైన చర్చకు, తద్వారా మార్పునకు దోహదం చేస్తుంది" అని అన్నారు. "మీరు తప్పకుండా రాయాలి. ఏవైనా సలహాలు కావాలంటే ఫోన్ చెయ్యండి" అంటూ తన వివరాలు ఇచ్చారు. కొన్నాళ్ళు ఆలోచించాక... నా అనుభవాల్ని రాయడం ప్రారంభించాను. ఆ సంగతే సత్యన్ గారికి చెప్పాను. "ఒక ఎడిటర్ ఉన్నారు. మీరు ఎలా రాసినా... దాన్ని చక్కటి భాషలో మార్చి రాస్తారు" అని ఆయన సూచించారు. "వద్దు సార్! నేను చదివింది తొమ్మిదో తరగతే. నా పుస్తకంలో భాష ఆ స్థాయిలోనే ఉండాలి" అని చెప్పాను. ఆయన కూడా సరేనన్నారు. కొన్ని నెలల్లో నా పుస్తకాన్ని పూర్తి చేశాను. దానికి 'చెంగల్‌చూలయిల్ ఎంతె జీవితమ్' (చెంగల్‌చూలాలో నా జీవితం) అని పేరు పెట్టాను. నేను ఊహాశక్తి, సృజనాత్మకత ఉన్న రచయితను కాదు. సాహిత్య భాషలో రాయడం నాకు చేతకాదు. నాకు ఎదురైన సంఘటనలు, నేను ఎదుర్కొన్న కష్టాలు, పడిన వేదనలు, సంతోషకరమైన రోజులు, నేను ధరించిన దుస్తులు, తిన్న తిండి, తిరిగిన ప్రదేశాలు... ఇలా ప్రతిదీ నాకు వచ్చిన భాషలో రాశాను. ఇది సాహిత్యం కాదు. నా జీవితం... ఒక విధంగా నా చుట్టూ ఉన్న సమాజం జీవితం

అటు గుర్తింపు, ఇటు ఈసడింపులు...2014లో సిందా పబ్లికేషన్స్ నా రచనను పుస్తక రూపంలోకి తెచ్చింది. దానికి వచ్చిన స్పందన నేను ఎన్నడూ ఊహించనిది. తద్వారా ఎందరో ప్రముఖులు నాకు పరిచయం అయ్యారు. "మీ రచన సహజంగా ఉంది. మీకు ఎదురైన సంఘటనలను నిక్కచ్చిగా వెల్లడించారు" అనే అభినందనలు... "మా గొంతు వినిపించావు" అంటూ స్థానికుల ఆత్మీయ వచనాలు... అన్నిటికన్నా సంతోషం కలిగించిన విషయమేమిటంటే "ఈ పుస్తకంలో భిన్నమైన అనుభవాలు ఉన్నాయి. ఈ తరానికి ఇది ఒక స్ఫూర్తిమంతమైన కథ..." అంటూ దాన్ని ఇటీవలే కేరళలో అతి పెద్ద విశ్వవిద్యాలయమైన 'కాలికట్ యూనివర్సిటీ' ఎంఏ సిలబస్‌లో, 'కన్నూర్ యూనివర్సిటీ' బీఏ సిలబస్‌లో చేర్చారు. సామాజిక వివక్ష గురించి విశ్వవిద్యాయాల్లో బోధించడం చాలా మంచి విషయం. దీనివల్ల రాబోయే తరంలోనైనా మంచి మార్పు వస్తుందని నా ఆశ. ఇప్పుడు మరో పుస్తకం రాసే పనిలో ఉన్నాను. అది కూడా చెంగల్‌చూలా గురించే. ఇక, నా వ్యక్తిగత విషయాలకు వస్తే... ప్రస్తుతం ఘన వ్యర్థాల నిర్వహణ కోసం 'హరిత కేరళం' ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన 'హరిత కర్మ సేన'లో శానిటరీ వర్కర్‌గా ఉంటున్నాను. రోజూ ఇంటింటికీ వెళ్ళి చెత్త సేకరించే ఆ వృత్తే అప్పుడూ ఇప్పుడూ నా జీవనాధారం. మా ఇద్దరు అబ్బాయిలు నిధీశ్, సుధీశ్ కూడా వాద్య కళాకారులే. స్థానిక మహిళల కోసం 'వింగ్స్ ఆఫ్ విమెన్' అనే సంస్థను, దానికి అనుబంధంగా ఒక గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నాను. సామాజిక కార్యక్రమాల్లో మహిళలను భాగస్వాముల్ని చేస్తున్నాను. మన సమాజంలో వివక్ష ఇంకా పాతుకొనే ఉంది. మా అబ్బాయిలు కూడా చేదు అనుభవాలు ఎన్నో ఎదుర్కొన్నారు. రచయిత్రిగా గుర్తింపు ఒకవైపు, అట్టడుగు కులానికి చెందినదానిగా ఈసడింపులు మరొకవైపు నాకు ఎదురవుతూనే ఉన్నాయి. అవి లేని సమాజం రావాలి. అందరూ హుందాగా, గౌరవంతో, తమ శ్రమకు తగిన గుర్తింపుతో బతకాలి. అదే నా కల."

అక్కడ జీవితం ప్రతిరోజూ పోరాటమే. కులం, రంగు, మతం... ఇలా ప్రతి విషయంలోనూ మేము వివక్ష ఎదుర్కొంటూనే ఉంటాం. ఇప్పుడు నాకు 48 ఏళ్ళు. నా కళ్ళముందు తిరువనంతపురం ఎంతో మారింది. కానీ చెంగల్‌చూలా మాత్రం అలాగే ఉంది. రీసెర్చ్ పేరుతో, ప్రాజెక్టుల పేరుతో మా ప్రాంతానికి ఎందరో వస్తూ పోతూ ఉంటారు. కానీ ఎలాంటి ప్రగతీ ఉండదు.

మదర్ థెరిసా

# వారసురాలు



ఈ సిస్టర్ నిజంగానే మదర్ థెరిసా వారసురాలు. ఎందుకంటే.. ఓ వ్యక్తి ఆరోగ్యం బాగలేదు, ఆర్థకంగా సాయం చేయండి అని అడిగితే.. ఈమె ఏకంగా కిడ్నీ దానం చేసి తన ప్రేమ గుణాన్ని చాటుకున్నది.

తమిళనాడులో అలప్పుజ ప్రాంతానికి చెందిన సిస్టర్ రోజ్ ఆంటో.. నన్‌గా కథోలిక్ సంఘంలో సేవ చేస్తున్నది. అంతేకాదు తాను సెయింట్ జోసెఫ్ కాలేజ్‌లో హిందీ డిపార్ట్‌మెంట్‌కు హెడ్‌గా కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకరోజు సిస్టర్ రోజ్ దగ్గరకు కొందరు వ్యక్తులు వచ్చి.. ఇరింజలకుడ ప్రాంతానికి చెందిన తిలకన్ అనే వ్యక్తికి కిడ్నీలు పాడయ్యాయి. కుటుంబం కష్టాల్లో ఉన్నది ఆర్థిక సాయం చేయండి అని కోరారు.

అయితే పలు సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనే సిస్టర్ రోజ్.. భర్త చనిపోయిన మహిళలకు ఆర్థికంగా సాయం చేసేవారు. అప్పుడే తిలకన్ గురించి ఆరా తీశారు. అతని దయనీయ పరిస్థితి, కుటుంబ ఆర్థిక బాధలు తెలుసుకొని తిలకన్‌కు తన కిడ్నీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కొచ్చిలోని వీపీఎస్ దవాఖాన వైద్యులను సంప్రదించి తన కిడ్నీ దానం చేసింది. దీంతో వైద్యులు ఆ కిడ్నీని తిలకన్‌కు అమర్చారు. సిస్టర్ రోజ్ ఆంటో దయార్థ హృదయానికి తిలకన్ కుటుంబం కృతజ్ఞతలు చెబుతున్నది. సిస్టర్ రోజ్ మదర్ థెరిసా వారసురాలని కొనియాడుతున్నారు.

## శాకాహారం ప్రమాదమా?



మాంసాహారం శరీరాన్ని దెబ్బతీస్తుంది.. శాకాహారం తినాలని చాలామంది చెప్తుంటారు. కానీ ఇప్పుడొచ్చిన చిక్కేంటంటే.. శాకాహారమూ ప్రమాదమట. అదెలా?

బరువెక్కడం.. రోగాల బారిన పడటం.. సౌందర్యం దెబ్బతినడం వంటి సమస్యల నుంచి బయటపడాలంటే మాంసాహారం తగ్గించాలని నిపుణులు చెప్తుంటారు. శాకాహారం ఎక్కువగా తీసుకోవాలంటారు. కొవ్వులను తగ్గించడం.. కొలెస్ట్రాల్‌ను నిరోధించడమే కాకుండా మెదడు చురుగ్గా పనిచేయాలంటే కూరగాయలే ఉత్తమం అని సలహా ఇస్తుంటారు. కానీ అతిగా కూరగాయలు అసలుకే ఎసరు తీసుకొస్తాయంటున్నారు హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన నిపుణులు. ఏకరీతి కూరగాయల వల్ల పెద్దగా పోషక ప్రయోజనమేమీ ఉండదట. వారానికి సరిపడా కూరగాయలు తెచ్చుకుంటాం.. అవి అయిపోగానే మళ్లీ వారానికి సరపడా తెచ్చుకుంటాం.

కూరగాయల..ఆకు కూరల సంఖ్య మారుతుందే తప్ప.. వాటి స్థానం ఎప్పటికీ ఒకేలా ఉంటుంది. తిన్నవే మళ్లీ మళ్లీ తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవట. శాకాహారపు వేపుళ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరానికి ప్రమాదమని నిపుణుల అభిప్రాయం. క్రమం తప్పిన శాకాహారం తీసుకోవడం వల్ల మొదటగా తల వెంట్రుకలు రాలిపోతాయట. తల వెంట్రుకల గట్టిదనానికి ఏకరీతి ఆహారం కాకుండా అన్ని రకాలా పోషకాలున్న ఆహారం తీసుకోవడం మంచిది. శాకాహారం వల్ల మూడ్ మారుతుందట. శాకాహారం వల్ల 25శాతం గుండెకు మంచి జరిగితే 35 శాతం ప్రమాదకరమని సర్వేలు చెప్తున్నారు. ఎక్కువగా ప్రతికూల ధోరణితో ఆలోచిస్తారట. కాబట్టి తక్కువ మోతాదులో మాంసాహారం తీసుకోవడం శ్రేయస్కరమట. ధాన్యాలు.. పండ్లు.. నట్స్.. లెగ్యూమ్స్ వంటివి శరీరానికి మంచివని సూచిస్తున్నారు.

# ఆరోగ్య సల్ఫర్..!



-గుడ్లలో ప్రోటీన్లతో పాటు సల్ఫర్ కూడా అధికంగా ఉంటుంది. గుడ్డును ఉడికించి తినడం వల్ల ప్రోటీన్లు, ఖనిజాలు శరీరానికి అందుతాయి.

-వెల్లుల్లి, ఉల్లి, ఉల్లికాడలు, కేసరము వంటి కూరగాయల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది. పెద్దపేగు, ఊపిరితిత్తులు, ఆహార నాళాల్లో క్యాన్సర్ కణాల వృద్ధిని నిలువరిస్తుంది.

-అవిసె గింజల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ అత్యధికంగా ఉంటాయి. ఎమినో ఆమ్లాల వల్ల మెదుడు, కాలేయం మంచిగా పనిచేస్తాయి.

-చిక్కుళ్లు, ఎండిన బీన్స్, సోయా బిన్స్ వంటి ధాన్యాల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది.

## బరువు పెరగడం లేదా?



మీ పిల్లలు పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్నారా? కండ పుష్టిలేక నీరసించిపోతున్నారా? అయితే ప్రోటీన్లు శరీరానికి అధికంగా అందించే ఈ ఆహారం పెట్టండి.

-పాల ద్వారా లభించే వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు కండపుష్టికి సాయపడుతాయి. పిల్లల ఆహారంలో వెన్నను భాగం చేస్తే సులభంగా బరువు పెరుగుతారు.

-పాలు, మీగడలో కూడా అధిక కేలరీలు ఉంటాయి. ప్రతిరోజూ రెండు గ్లాసుల పాలు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. తినడానికి ఏమైనా ఇవ్వాలనుకుంటే తృణధాన్యాలు, మీగడ ఉండేలా చూసుకోండి.

-తక్కువ ధరలో అధిక మాంసకృత్తులు అందించే ఆహారం కోడిగుడ్లు. రోజువారీ ఆహారంలో గుడ్డును చేర్చితే బరువు పెరగడమే కాదు.. తెలివితేటలు కూడా పెరుగుతాయి.

-అధిక కేలరీలు ఉండి తక్షణమే శక్తినిచ్చే పండు అరటి. ఇవి పిండి పదార్థాలను అందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన కొవ్వును పెంచుతాయి.

-చికెన్ కండరాలను పెంచడంలో సాయపడుతుంది. తక్కువ బరువుతో బాధపడే చిన్నారులకు రోజూ అవసరమైనంత చికెన్ తినిపించాలి.-అవకాడో పండులో ఉండే కొవ్వు, పోషకాలు పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయి. క్రమం తప్పకుండా ఇవి తినడం వల్ల బరువు పెరుగుతారు.




## కాస్త రిలీఫ్.. స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ- నవభూమి:** బంగారం, వెండి కొనుగోలు చేయాలనువారికి గుడ్ న్యూస్. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం వెండిధరలు నేడు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఈరోజు(సెప్టెంబర్ 16న) ఉదయం 6.25 నిమిషాల నాటికి దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా 10 రూపాయలు తగ్గి రూ. 68,790కి చేరగా, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 75,030కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 74,880కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 68,640కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా కిలోకు 100 రూపాయలు తగ్గింది. దీంతో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న గోల్డ్, సిల్వర్ రేట్ల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. %దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో గోల్డ్ రేట్లు (10 గ్రాములకు, 24 క్యారెట్లు, 22 క్యారెట్లు)ఢిల్లీలో రూ. 75,030, రూ. 68,790
విజయవాడలో రూ. 74,880, రూ. 68,640
హైదరాబాద్‌లో రూ. 74,880, రూ. 68,640
బెంగళూరులో రూ. 74,880, రూ. 68,640
ముంబైలో రూ. 74,880, రూ. 68,640
వడోదరలో రూ. 74,930, రూ. 68,690
చెన్నైలో రూ. 74,880, రూ. 68,640
కోల్‌కతాలో రూ. 74,880, రూ. 68,640
ప్రధాన నగరాల్లో కిలో వెండి ధరలు
ముంబైలో రూ. 91900
ఢిల్లీలో రూ. 91900
కోల్‌కతాలో రూ. 91900

## 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024.. ప్రముఖ స్మార్ట్ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు..!




**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ 'అమెజాన్' ప్రతి ఏడాది మాదిరే ఈ ఏడాది 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్-2024' ప్రకటించింది. ఎట్టకేలకు సేల్స్ తేదీలు కూడా వచ్చేశాయి. ఐ-ఫోన్ 13, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫ్లిప్ 6 వంటి ప్రీమియం సెగ్మెంట్ స్మార్ట్ ఫోన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. స్మార్ట్ ఫోన్లపై 40 శాతం వరకూ ధర తగ్గింపు లభిస్తుంది. దీంతోపాటు ఎస్బీఐ కార్డు యూజర్లు, అమెజాన్ ప్రైమ్ మెంబర్లకు మరిన్ని బెనిఫిట్లు, ఎక్స్ఛేంజ్ బోనస్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ఈ నెల 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్-2024 ప్రారంభం అవుతుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 26 అర్ధరాత్రి నుంచే సేల్స్ ఆఫర్లు అందుబాటులోకి వస్తాయి. ఇదే సమయంలో మరో ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ 'ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్' కూడా కూడా అందుబాటులో ఉంది.

ఆపిల్ ఏ15 బయోనిక్ ఎస్వోసీ ప్రాసెసర్, డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఈ నెల 16న విడుదలైన ఐఓఎస్ 18 అప్ డేట్ తో వస్తున్న ఐఫోన్ 13పై భారీ డిస్కౌంట్లు లభిస్తాయి. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా 5జీ, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 6, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫ్లిప్ 6 ఫోన్లు తక్కువ ధరకే లభిస్తాయి. షియోమీ 14 సివి ఫోన్ తోపాటు వన్ ప్లస్ 12 సిరీస్ ఫోన్లపైనా భారీ డిస్కౌంట్లు అందిస్తోంది అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్. తాజాగా మార్కెట్లో ఆవిష్కరించిన మోటరోలా రేజర్ 50 సిరీస్ ఫోన్లపై డిస్కౌంట్లు ప్రకటించారు. టెక్నో, ఐటెల్, వివో వంటి బ్రాండెడ్ స్మార్ట్ ఫోన్లపై తక్కువ ధరలు అందుబాటులో ఉన్నాయి. డిస్కౌంట్లతోపాటు క్యాష్ బ్యాక్ ఆఫర్లు, నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు లభిస్తాయి. అమెజాన్ పే, పే లేటర్ బెస్ట్ పేమెంట్ ఆఫర్లు, కూపన్ డిస్కౌంట్లు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఎస్బీఐ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి 10 శాతం ఇన్ స్టంట్ డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది అమెజాన్.

## జనరేటివ్ ఏఐలో లోటుపాట్లు : న్యూ టెక్నాలజీపై డచ్ బ్యాంక్ రిపోర్ట్



**న్యూఢిల్లీ- నవభూమి:** జనరేటివ్ ఏఐ అన్ని రంగాల్లో పెను మార్పులకు శ్రీకారం చుడుతుండగా నూతన టెక్నాలజీపై డచ్ బ్యాంక్ రీసెర్చ్ రిపోర్ట్ ఆసక్తికర వివరాలు వెల్లడించింది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీని కొత్తపుంతలు తొక్కించే సత్తా కలిగిఉన్నా నిర్ధిష్ట టాస్క్‌ల విషయంలో ముఖ్యంగా గణితంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అనువాదం, సమ్మరైజింగ్, డ్రాఫ్టింగ్, క్రియేటివ్ కంటెంట్ వంటి పలు అంశాల్లో జనరేటివ్ ఏఐ ఉపయోగకరమని వెల్లడైనా తార్కికం, ప్రపంచంపై అవగాహన పెంపొందించడంలో దాని పరిమితులు ముఖ్యమైన అడ్డంకులుగా మిగిలిపోయాయని పేర్కొంది.

కొన్ని కార్యకలాపాల్లో జనరేటివ్ ఏఐ అద్భుతంగా పనిచేస్తున్నా గణాంక టాస్క్‌ల వంటి నిర్ధిష్ట అంశాల్లో ఇది ఏమాత్రం మెరుగ్గా లేదని నివేదిక తేల్చిచెప్పింది. విశ్వసనీయ డేటాను వాడినప్పటికీ అసమగ్ర సమాచారాన్ని జనరేటివ్ ఏఐ వ్యవస్థలు ఉత్పత్తి చేస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రస్తుత సొల్యూషన్స్ ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోతున్నాయని పేర్కొంది. ఏఐ మోడల్స్ విస్తృతంగా మెరుగవుతున్నా ఈ సవాళ్లు అలాగే ఉన్నాయని స్పష్టం చేసింది.

ప్రతి సెట్టింగ్‌లో నూతన టెక్నాలజీ సమర్ధవంతంగా లేదని రియల్ వరల్డ్ అప్లికేషన్స్ వెల్లడిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఇక అధిక నియంత్రణతో కూడిన ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో ఏఐ వినియోగం మందకొడిగా ఉందని నివేదిక గుర్తించింది. ఈ రంగాల్లో చిన్నపాటి తప్పులు తీవ్ర పరిణామాలకు దారితీసే ముప్పు ఉండటం ఈ రంగాల్లో ఏఐ వాడకాన్ని నియంత్రిస్తున్నాయని పేర్కొంది.

## రూ.347తో బీఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్.. 54 రోజుల వ్యాలిడిటీ.. 3జీబీ డేటా..!

**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ ప్రభుత్వ టెలికం రంగ సంస్థ భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ సరికొత్త ప్లాన్‌తో యూజర్ల ముందుకు వచ్చింది. ఇటీవల కాలంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కంపెనీలు రీచార్జ్ ప్లాన్‌ను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో చాలామంది యూజర్లు బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలోనే బీఎస్ఎన్ఎల్ సైతం యూజర్లను పెంచుకునేందుకు ఆకర్షణీయమైన ప్లాన్‌ని తీసుకువస్తున్నది. తాజాగా రూ.347 ప్లాన్‌ని ప్రకటించింది. ఇందులో యూజర్లకు 54 రోజుల వ్యాలిడిటీ లభించనున్నది. అంతే కాకుండా 54 రోజుల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

అలాగే, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, రోజుకు 5జీబీ డేటాతో పాటు అదనంగా మరో 3 జీబీడేటా ఫ్రీగా ఇవ్వనున్నది. 54 రోజులకు 162, అదనంగా 3జీబీ డేటా కలిపి మొత్తం 165 జీబీ డేటా యూజర్లకు లభించనున్నది. హార్డీ, చాలెంజర్ ఎరీనా గేమ్స్, గేమాన్, ఆస్ట్రోటెల్, గేమియం, జింగ్ మ్యూజిక్, వావ్ ఎంటర్‌టైన్‌మెంట్, బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్, లిస్టిన్ పాడ్‌కాస్ట్ సబ్‌స్క్రిప్షన్ ఫ్రీగానే లభించనున్నది.

# డిజైన్ ఎక్సలెన్స్‌తో ప్రక్రియల సమన్వయం



**న్యూఢిల్లీ- నవభూమి:** భారతదేశంలో బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా డీలర్‌షిప్‌లను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. శ్రేష్ఠతను అందించేందుకు, ఆధునిక అవసరాలను తీర్చడానికి పునర్నిర్మించిన సేవలు సౌకర్యాలు Retail.NEXT లో ఉంటాయి. రానున్న 36 నెలల్లో 33 నగరాల్లోని 56 సౌకర్యాలలో Retail.NEXT సేవలు అందుబాటులోకి వస్తాయి. విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియాలో, మేము లగ్జరీ అనుభవాన్ని పునర్నిర్వచించడం ద్వారా గేమ్‌ను మారుస్తున్నాము. మేము Retail.NEXT పరిచయంతో, కేవలం అనుభవాలను మాత్రమే మెరుగుపరచడం లేదుబీ మేము బిఎండబ్ల్యూ డీలర్‌షిప్‌కి సంబంధించిన ప్రతి సందర్శన ఒక ప్రత్యేకమైన ప్రపంచానికి ఒక అడుగు కన్నా ఎక్కువగా మోడర్నిటీ, ప్రోగ్రెస్ వాస్తవమైన లగ్జరీ ఉంటుంది. అలాగే Retail.NEXT డీలర్‌షిప్‌లు 'ఫైజిటల్' ఆవిష్కరణలను సమగ్రపరచడం ద్వారా కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌ను విప్లవాత్మకంగా మార్చడానికి రూపొందించబడ్డాయి. ఇక్కడ భౌతికంగా డిజిటల్‌ను వాతావరణాలలో కలుస్తుండగా, అవి ఫార్వర్డ్-థింకింగ్‌గా ఉంటాయి. భారతదేశంలో లీనమయ్యే లగ్జరీ అనుభవం గురించి మేము మా దృష్టిని విస్తరింపజేసినప్పుడు ఈ చొరవ దేశవ్యాప్తంగా రోల్-అవుట్‌కు నాంది పలికింది. మా డీలర్ భాగస్వాములు బిఎండబ్ల్యూ గ్రూప్ పట్ల అచంచలమైన అంకితభావం ఇండియాలో %Retail.NEXT% ని అందుబాటులోకి తీసుకురావడం కోసం 3 సంవత్సరాల వ్యవధిలో గణనీయమైన పెట్టుబడిని అందించినందుకు మేము వారిని ఎంతో అభినందిస్తున్నాము" అని తెలిపారు.

లగ్జరీ ఆటోమోటివ్ సెగ్మెంట్‌లో Retail.NEXT ఆటోమోటివ్ రిటైల్ అనుభవాన్ని పునర్నిర్వచిస్తుంది. ఇది వారి సేల్స్ లేదా సర్వీస్ అవసరాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ అంతరాయం లేని అనుభవాన్ని ధ్రువీకరిస్తుంది. ఇది వ్యక్తిగతీకరించిన సేవతో డిజిటల్ ఆవిష్కరణను మిళితం చేసి, డైనమిక్ ఆకర్షణీయమైన వాతావరణాన్ని అందిస్తుంది. లేఅవుట్‌లో మినిమలిస్ట్ డిజైన్ ఎలిమెంట్స్‌తో ఓపెన్ స్పేస్‌లు ఉంటాయి. ఇది షోరూమ్ ద్వారా స్పష్టమైన ఫ్లోను అనుమతిస్తుంది. హై-టెక్ డిజిటల్ ఇంటర్‌ఫేస్‌లు సదుపాయం అంతటా ఏకీకృతం చేయబడ్డాయి. వాహన లక్షణాలను అన్వేషించడానికి, వారి ప్రాధాన్యతలను అనుకూలీకరించడానికి, అనుకూలమైన సిఫార్సులను స్వీకరించడానికి అవకాశాలను అనుమతిస్తుంది.

అదనంగా, డిజైన్ ప్రైవేట్ సంప్రదింపులు, వాహన హ్యాండ్ఓవర్‌ల కోసం ప్రత్యేకమైన ప్రాంతాలను కలిగి ఉంటుంది. ప్రతి పరస్పర చర్య సాధ్యమైనంత వ్యక్తిగతీకరించబడి గుర్తుంచుకోదగినదిగా ఉండేలా చేస్తుంది. అదే విధంగా Retail.NEXT తో, బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా తన వాహనాలను ప్రదర్శించడమే కాకుండా లగ్జరీ, ఆవిష్కరణ కస్టమర్ సంతృప్తికి బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబించే భవిష్యత్-ఫార్వర్డ్ రిటైల్ స్థలాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అదే విధంగా Retail.NEXT సందర్శకులను వాహనాలను 'సెంట్రల్ కస్టమర్ వాక్‌వే' వెంట మధ్యలో ఉంచుతుంది. 'వన్ ఫ్లోర్' 'వన్ సీలింగ్' BMW, MINI బిఎండబ్ల్యూ మోటోరాడ్, సేల్స్ అండ్ సర్వీస్, కొత్త బిఎండబ్ల్యూ ప్రీమియం సెలక్షన్ వ్యాపార ప్రాంతాల మధ్య విభజన లేకుండా ఒకే స్థిరమైన ఫ్లోరింగ్‌లో ఉన్న అన్ని ప్రీ-ఓన్డ్ కార్లు. సేల్స్ సర్వీస్ కోసం అంకితమైన సింగిల్ ఎంట్రీ స్పష్టమైన ఎంట్రీ పాయింట్‌ను నిర్ధారిస్తుంది. విక్రయాలు లేదా సేవా ప్రశ్నలను పరిష్కరించేందుకు డీలర్‌షిప్‌ను సజావుగా నావిగేట్ చేయడాన్ని సులభం చేస్తుంది.

షోరూమ్‌లోకి ప్రవేశించే సందర్శకులకు సంప్రదాయ రిసెప్షన్ కౌంటర్‌కు బదులుగా వెల్‌కమ్ స్టాండ్ వద్ద వ్యక్తిగత సాదర స్వాగతం లభిస్తుంది. తద్వారా వారికి డీలర్‌షిప్ సిబ్బందికి మధ్య భౌతిక అవరోధం తగ్గుతుంది. మల్టిఫంక్షన్ కౌంటర్ వెల్‌కమ్ స్టాండ్‌లతో పాటు ద్వితీయ ఇంటరాక్టివ్ స్పాట్‌గా పనిచేస్తుంది. పార్ట్స్ - యాక్సెసరీస్ అమ్మకాలకు లేదా కొత్త లేదా ప్రీ-ఓన్డ్ కార్ సేల్స్ కోసం క్యాషియర్ డెస్క్‌గా ఉపయోగించవచ్చు. సెంట్రల్ కస్టమర్ వాక్‌వే ప్రీమియం లగ్జరీ వాహనాల ఆకట్టుకునే శ్రేణి ద్వారా షోరూమ్‌ను నావిగేట్ చేయడానికి సందర్శకులకు సహాయపడుతుంది. సెంట్రల్ కస్టమర్ హాస్పిటాలిటీ ప్రాంతం- మధ్యలో ఉన్న బిఎండబ్ల్యూ బార్ - లాంజ్ సందర్శన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు, పానీయాలను తీసుకునేందుకు సరైన ప్రాంతాన్ని అందిస్తుంది. అదే విధంగా Retail.NEXT షోరూమ్‌లోని పార్ట్స్ - యాక్సెసరీస్ లైఫ్‌స్టైల్ కలెక్షన్‌ను ఏకీకృతం చేస్తుంది. ఇప్పుడు సెంట్రల్ హాస్పిటాలిటీకి ఇది చేరువగా ఉంటుంది. అదనంగా, పూర్తిగా యాక్సెస్ చేయబడిన హైలైట్ కారు డీలర్‌షిప్ వద్ద 'వావ్-ఎఫెక్ట్'ని సృష్టిస్తుంది. కస్టమర్ కన్సల్టేషన్ స్టేజీలు షోరూమ్ అంతటా వ్యూహాత్మకంగా ఉన్నాయి. సర్వీస్ కన్సల్టేషన్ క్లయింట్ కోరుకునే చోట పరిస్థితికి తగిన చోట జరుగుతుంది. ప్రత్యేకమైన లివింగ్ రూమ్ వాతావరణం కార్లకు దగ్గరగా ఉండే సీటింగ్ హాయిగా ఉండే స్థానం కన్సల్టేషన్‌ల కోసం రిలాక్స్డ్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. పర్సనల్ సర్వీస్ అడ్వైజర్ బిఎండబ్ల్యూ జీనియస్‌లు ఉత్పత్తి లక్షణాలు సేవలపై సమగ్ర సమాచారాన్ని అందించడానికి వినూత్న డిజిటల్ విక్రయ సాధనాలను కలిగి ఉంటారు. సేల్స్ అండ్ సర్వీస్ కన్సల్టెన్సీ లాంజ్‌లు ఫైనాన్సింగ్, లీజింగ్, ఆఫ్టర్‌సేల్స్ సర్వీస్ మొదలైన విభిన్న అంశాలపై చర్చించేందుకు అధిక స్థాయి గోప్యత అవసరమయ్యే పరిస్థితులకు తగిన విధంగా ప్రత్యేక ప్రాంతాలను అందిస్తాయి.

## 2025 నాటికి 5 లక్షల సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచాలని లక్ష్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 'పరివర్తన్'

**న్యూఢిల్లీ- నవభూమి:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం పరివర్తన్‌లో భాగంగా, 2025 నాటికి ఏడాదికి ?60,000 కన్నా తక్కువ సంపాదించే 5 లక్షల మంది సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం వ్యాప్తంగా 10 కోట్ల మందికి పైగా ప్రజల జీవితాలను ఇప్పటికే సానుకూలంగా ప్రభావితం చేసిన పరివర్తన్ కార్యక్రమం 10 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బ్యాంక్ ఈ కార్యక్రమాన్ని ప్రకటించింది. గ్రామీణాభివృద్ధిపై బ్యాంక్ దృష్టి సారించడం, సుస్థిర వృద్ధిని పెంపొందించడం, బలహీన వర్గాలను ఉద్ధరించడంలో తన నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

భారతదేశంలో పరివర్తన్ కార్యక్రమం 2014లో ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో అతిపెద్ద కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. ఇది 28 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలలో చురుకుగా ఉంది. ఇది 17 ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (%వాణ+%లు)లో 9తో తన ప్రయత్నాలను సమం చేస్తూ, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ ఆర్థిక చేరిక వంటి కీలక రంగాలలో గణనీయమైన పురోగతి సాధించింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2014లో ప్రారంభించిన 'పరివర్తన్' భారతదేశంలోని సముదాయాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలనే లక్ష్యంతో స్థాపించబడింది. గత దశాబ్దంలో రూ.5,100 కోట్లకు పైగా సీఎస్ఆర్ వ్యయంతో, పరివర్తన్ స్థిరమైన జీవనోపాధిని సృష్టించడం, స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడం, నిజ జీవితాలలో మార్పును తీసుకురావడం ద్వారా వ్యక్తులను బలోపేతం చేయడాన్ని స్థిరమైన లక్ష్యాలుగా పెట్టుకుంది. 2025 నాటికి సాధించాల్సిన లక్ష్యాలు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2025 నాటికి సాధించాల్సిన దశాబ్ద కాలపు జోక్యపు వారసత్వాన్ని పెంపొందించుకుంది:

ఏడాదికి 60,000 కన్నా తక్కువ సంపాదిస్తున్న 5 లక్షల మంది సన్నకారు రైతులకు ఆదాయ వృద్ధి.

దాదాపు 2 లక్షల మంది వ్యక్తులకు స్వయం సమృద్ధిని పెంచే సామర్థ్యాలతో సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణ.

✓ స్థానిక ఆర్థిక వ్యవస్థలు, స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించేందుకు 20,000 సంస్థలకు అభివృద్ధి మద్దతు.

50% మహిళల నేతృత్వంలోని 25,000 సముదాయ-నేతృత్వంలోని సంస్థల ప్రమోషన్.

2 లక్షల ఎకరాలకు సాగునీరు అందని భూమిని సాగునీటి కిందకు తీసుకురావడం, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం.

ఆహార భద్రత గ్రామీణ ఆదాయాన్ని పెంచడానికి 1 లక్ష ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేయడం.

విద్యకు ప్రాప్యతను మెరుగుపరచడానికి 25,000 ప్రతిభావంతులైన వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు.

కేంద్రీకృత విద్యా జోక్యం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు తరగతికి తగిన అభ్యాసాన్ని మెరుగుపరచడం.

%25 లక్ష్యం 25 లక్షల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని అధిగమించి ఇప్పటికే 38 లక్షల మొక్కలు నాటింది.

"నేడు, లాభదాయక సంస్థలకు వ్యాపార పనితీరు పునర్నిర్వచించబడింది. వ్యాపార పనితీరులో సామాజిక ప్రభావం అంతర్భాగం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ కమ్యూనిటీకి తిరిగి ఇవ్వడం స్థిరమైన అభివృద్ధికి మద్దతు ఇవ్వడంపై దృష్టి సారించే బహుళ ప్రోగ్రామ్‌లను కలిగి ఉంది" అని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కైజాద్ ఎం భారుచా వివరించారు.

అదే విధంగా 23-24లోనే, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ 150 కన్నా ఎక్కువ ఎన్‌జీఓ భాగస్వాములు అమలు చేసే ఏజెన్సీలతో నిమగ్నమై ఉంది. "ఈ కార్యక్రమాల నిర్వహణకు సహకారం కీలకమని మేము విశ్వసిస్తున్నాము. సమాజపు ఆర్థిక ఆర్థిక శ్రేయస్సు ప్రతి బాధ్యతగల రుణదాత కోరుకుంటారు. ఈ సూత్రానికి మా నిబద్ధత మా సీఎస్ఆర్ కార్యక్రమంలో ప్రత్యేకంగా చాటి చెబుతున్నాము. నిస్సందేహంగా, బ్యాంకింగ్ వ్యాపారం నమ్మకంతో, బాధ్యతాయుతమైన రుణదాతగా ఉంది దేశ నిర్మాణానికి సహకరించడానికి బ్యాంక్ కట్టుబడి ఉంది" అని ఆయన వివరించారు.

బ్యాంక్ పరివర్తన్ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి, విద్యను ప్రోత్సహించడం, నైపుణ్య శిక్షణ జీవనోపాధి పెంపుదల, ఆరోగ్య సంరక్షణ పరిశుభ్రత ఆర్థిక అక్షరాస్యత చేర్చడం వంటి 5 కీలక రంగాలపై దృష్టి సారించాయి. ఈ స్తంభాలు 17 యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లో 9తో కూడా సమలేఖనం అయి ఉన్నాయి.

బ్యాంకు సీఎస్ఆర్ కార్యక్రమం ఫోకస్డ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా లక్ష్య ప్రభావాన్ని సృష్టించడానికి మాత్రమే కాకుండా, సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం ద్వారా ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి రూపొందించబడింది.

"భారతదేశ జనాభాలో 65% పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నందున, గ్రామాలలో శ్రేయస్సు జీవనోపాధి వృద్ధికి అనుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే సమగ్ర అభివృద్ధిని సాధించగలమని మేము గట్టిగా నమ్ముతున్నాము. మేము మా ప్రోగ్రామ్ కోసం గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తాము ప్రస్తుతం మా కార్యక్రమాలు 70% అటువంటి ప్రాంతాల్లో అమలు చేయబడుతున్నాయి" అని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సిఎస్ఆర్ హెడ్ - నుస్రత్ పఠాన్ పేర్కొన్నారు.

**ఇప్పటివరకు ప్రయాణం**

ప్రారంభమైనప్పటి నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ 9,270 గ్రామాలకు 10 లక్షల కన్నా ఎక్కువ కుటుంబాలకు చేరుకుంది. బ్యాంక్ సోషల్ ఔట్రీచ్ భారతదేశంలోని 112 ఆకాంక్షాత్మక జిల్లాలలో 85ని కవర్ చేస్తుంది. లక్ష్యంతో కూడిన జోక్యాల ద్వారా అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు సాధికారత కల్పించడంపై దృష్టి సారించింది.

"మా కార్యక్రమాలు సామర్థ్యం పెంపుదల, ఆర్థిక అక్షరాస్యత, క్రెడిట్ వ్యవస్థాపక ప్రయత్నాలను ప్రోత్సహించడంతోపాటు వ్యవసాయ సంబంధిత పద్ధతుల కోసం నైపుణ్యాలను పెంపొందించడం. కెపాసిటీ డెవలప్‌మెంట్ జీవనోపాధిని సృష్టించడం అనే విస్తృతమైన థీమ్ కింద, మేము వ్యక్తిగత సంస్థాగత అభివృద్ధి కోసం ప్రత్యేక లక్ష్యాలను ఏర్పరచుకున్నాము" అని భారుచా పేర్కొనానరు.

**కీలక అంశాలు**

గత దశాబ్దంలో, పరివర్తన్ గణనీయమైన సహకారాన్ని అందించింది, వీటిలో:

సామాజిక ప్రచారం ద్వారా 10 కోట్ల జీవితాలు సానుకూలంగా ప్రభావితమయ్యాయి.

9,270 గ్రామాలకు చేరుకుంది 10.86 లక్షల కుటుంబాలకు మద్దతు లభించింది.

స్థిరమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి 13,000 పైగా నీటి సంరక్షణ నిర్మాణాలు అభివృద్ధి చేయబడ్డాయి.

గ్రామీణ గృహాలకు నమ్మదగిన శక్తిని అందించడానికి 55,000 సోలార్ లైట్లు ఏర్పాటు చేయబడ్డాయి.

## జీవితకాల గరిష్ఠానికి సూచీలు.. 98 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..



**న్యూఢిల్లీ- నవభూమి:** జీవితకాల గరిష్ఠానికి సూచీలు.. 98 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్.. %హ్‌శీఎఇ మ్షితీనెవ్ జశ్రీశీంవ% ఎ దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 82,985.33 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత మళ్లీ కోలుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ జీవితకాల గరిష్ఠానికి చేరాయి. ఇంట్రాడేలో 82,832.82 పాయింట్లకు చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 83,184.34 పాయింట్లకు చేరి ఆల్‌టైమ్ హైకి చేరింది. చివరకు 97.84 పాయింట్ల లాభంతో 82,988.78 వద్ద ముగిసింది. 27.25 పాయింట్ల లాభంతో 25,383.75 వద్ద స్థిరపడింది.

ట్రేడింగ్‌లో దాదాపు 2,080 షేర్లు పురోగమించాయి. 1862 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో ఎన్‌టీపీసీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యుఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టపోయాయి. సెక్టార్లలో ఎఫ్ఎంసీజీ, టెలికాం మినహా, ఇతర అన్ని రంగాల సూచీలు బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, పవర్, రియాల్టీ, మీడియా, మెటల్ 0.4 నుంచి ఒకశాతం లాభంతో లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది.

## రూ.347తో బీఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్.. 54 రోజుల వ్యాలిడిటీ.. 3జీబీ డేటా..!




**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ ప్రభుత్వ టెలికం రంగ సంస్థ భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ సరికొత్త ప్లాన్‌తో యూజర్ల ముందుకు వచ్చింది. ఇటీవల కాలంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కంపెనీలు రీచార్జ్ ప్లాన్‌ను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో చాలామంది యూజర్లు బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలోనే బీఎస్ఎన్ఎల్ సైతం యూజర్లను పెంచుకునేందుకు ఆకర్షణీయమైన ప్లాన్‌ని తీసుకువస్తున్నది. తాజాగా రూ.347 ప్లాన్‌ని ప్రకటించింది. ఇందులో యూజర్లకు 54 రోజుల వ్యాలిడిటీ లభించనున్నది. అంతే కాకుండా 54 రోజుల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

అలాగే, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, రోజుకు 5జీబీ డేటాతో పాటు అదనంగా మరో 3 జీబీడేటా ఫ్రీగా ఇవ్వనున్నది. 54 రోజులకు 162, అదనంగా 3జీబీ డేటా కలిపి మొత్తం 165 జీబీ డేటా యూజర్లకు లభించనున్నది. హార్డీ, చాలెంజర్ ఎరీనా గేమ్స్, గేమాన్, ఆస్ట్రోటెల్, గేమియం, జింగ్ మ్యూజిక్, వావ్ ఎంటర్‌టైన్‌మెంట్, బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్, లిస్టిన్ పాడ్‌కాస్ట్ సబ్‌స్క్రిప్షన్ ఫ్రీగానే లభించనున్నది. మరో వైపు బీఎస్ఎన్ఎల్ యూజర్లకు 4జీ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నది. దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు నగరాల్లో 4జీ సేవలను ప్రారంభించింది. మిగతా నగరాల్లో దశలవారీగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. 4జీ సేవలు అందుబాటులో 5జీ సేవలు ప్రారంభించబోతున్నది.

## కొత్త పీపీఎఫ్ రూల్స్ అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..




**న్యూఢిల్లీ- నవభూమి:** పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఖాతాలను మైనర్ల కోసం కూడా తెరుచుకోవచ్చు. మారిన నిబంధనల ప్రకారం సదరు మైనర్లకు 18 ఏండ్లు నిండేదాకా ఈ ఖాతాలు పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీరేటుతో కొనసాగుతాయి. మైనార్టీ తీరిన తర్వాత పీపీఎఫ్ ఖాతాగా మార్చుకోవచ్చు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇక ఒకటికి మించి పీపీఎఫ్ ఖాతాలనూ తెరుచుకోవచ్చు. అలాగే ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీం (పీపీఎఫ్) 1968 కింద క్రియాశీల పీపీఎఫ్ ఖాతాలను తెరిస్తే ఫామ్ హెచ్ ద్వారా ఖాతాదారుని నివాస హెూదా గురించి అడగకపోతే పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ మార్గదర్శకాల ప్రకారం ఈ నెలాఖరుదాకా ఉండే వడ్డీరేట్లు వర్తిస్తాయి. పీపీఎఫ్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాధనం. అంతేగాక మదుపరులను దీర్ఘకాలిక ఆకర్షణీయ ప్రయోజనాలతో కూడిన సేవింగ్స్, పెట్టుబడులకు ప్రోత్సహించే పథకం ఇది. దీనికి ఆదాయ పన్ను (ఐటీ) మినహాయింపులూ వర్తిస్తాయి.



## బారాముల్లాలో తీవ్రవాదిని కాల్చి చంపిన సైనికులు.. వీడియో వైరల్..

**న్యూఢిల్లీ-నవభూమి:**జమ్ము, కశ్మీర్ లోని బారాముల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీ) పర్యటనకు ముందు జరిగిన ఈ ఎన్‌కౌంటర్ తీవ్ర కలకలం రేపింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన డ్రోన్ ఫుటేజ్ తాజాగా బయటకు వచ్చింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. బారాముల్లాలోని ఓ ఇంట్లో టెర్రరిస్ట్



దాక్కున్నాడని సమాచారం అందుకున్న సైన్యం వెంటనే ఆ ఇంటిని చుట్టుముట్టింది. ఉగ్రవాది దాక్కున్న ఆ ఇంటిపై బుల్లెట్ల వర్షం కురిపించింది .
సైన్యం కాల్పుల కారణంగా ఆ టెర్రరిస్ట్ రైఫిల్ పట్టుకుని ఇంటి నుంచి బయటకు పరిగెత్తుకుంటూ వచ్చాడు. ఒకచోట కింద పడిపోయాడు. కాసేపు కాల్పులు జరిపాడు. ఆ తర్వాత మెల్లిగా లేచి ఓ గోడ పక్కన దాక్కున్నాడు. సైన్యం ఆ గోడపై బుల్లెట్ల వర్షం కురిపించింది. అక్కడి నుంచి తెల్లని పొగ బయటకు రావడం వీడియోలో కనిపించింది. శనివారం రాత్రి జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో భారత సైన్యం మొత్తం ముగ్గురు తీవ్రవాదులను హతమార్చింది. పాక్ సైన్యం సహకారంతోనే ఈ తీవ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# తదుపరి ఢిల్లీ సీఎం ఎవరు?.. రేసులో ఉన్నది వీళ్లే!



**న్యూఢిల్లీ- నవభూమి:**'ఇది నాకు నేను విధించుకునే అగ్నిపరీక్ష. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా' అంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పదవి కాలం కొన్ని నెలలు మాత్రమే ఉన్నప్పటికీ.. కీలక అంశాలపై పార్టీ వైఖరిని స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఆప్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ శ్రేణుల్లో విస్తృత ఆమోదం ఉన్న నాయకుడు లేదా నాయకురాలని సీఎం పదవికి ఎంపిక చేయాలని నాయకత్వం చూస్తోంది. దీంతో కేజ్రీవాల్ వారసుడు ఎవరు? ఆయన జైల్లో ఉన్నంతకాలం ప్రభుత్వాన్ని, పార్టీని చక్కబెట్టిన మహిళా మంత్రి, పార్టీ సీనియకురాలు అతిషిని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తారా?. లేక ఇంకెవరికైనా బాధ్యతలు అప్పగిస్తారా?.. ఇలా అనేక ప్రశ్నలు రాజకీయవర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ఉన్నవారంటూ కొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారెవరో ఒకసారి గమనిద్దాం..

**రేసులో ముందున్న మంత్రి అతిషి..**

విద్య శాఖతో పాటు పలు కీలక శాఖలను నిర్వహిస్తున్న మంత్రి అతిషి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ఆమె చదువుకున్నారు. ఢిల్లీలో పాఠశాలల్లో విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి ఆప్ ప్రభుత్వం చేసిన కృషిలో ఆమె కీలకంగా వ్యవహరించారు. కల్కాజీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆమె ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్ సిసోడియా అరెస్ట్ అయ్యాక ఆమె మంత్రి అయ్యారు. సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా జైలులో ఉన్నప్పుడు ఆమె పార్టీని నడిపించారు. ఆగస్టు 15న ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేందుకు అతిషిని కేజ్రీవాల్ ఎంచుకున్నారు.

**సౌరభ్ భరద్వాజ్ మూడు సార్లు ఎమ్మెల్యే..**

మంత్రి సౌరభ్ భరద్వాజ్ కూడా ఢిల్లీ సీఎం రేసులో ఉన్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రభుత్వ ప్రభుత్వంలో విజిలెన్స్, హెల్త్ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. లిక్కర్ పాలసీ కేసులో సిసోడియా అరెస్టయిన తర్వాత ఆయన కూడా మంచి పేరు పొందారు. గతంలో భరద్వాజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేశారు. ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అగ్రనేతలు జైలులో ఉన్నప్పుడు పార్టీని చక్కబెట్టిన కీలక నేతల్లో ఈయన కూడా ఉన్నారు.

**పార్టీ కీలక సభ్యుడు రాఘవ్ చద్దా..**

ఆప్ జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న రాఘవ్ చద్దా పేరు కూడా సీఎం రేసులో వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్టీ కీలక నేతల్లో ఒకరిగా ఆయన గుర్తింపు ఉంది. కెరీర్ పరంగా గతంలో ఆయన చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆప్ ప్రారంభమైన నాటి నుంచి ఆయన పార్టీలో కొనసాగుతున్నారు. గతంతో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు. పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పార్లమెంట్‌లో కీలక సమస్యలపై గళం విప్పుతారని ఆయనకు మంచి గుర్తింపు ఉంది.

**సీనియర్ నేత కైలాష్ గెహ్లాట్..**

పార్టీ సీనియర్ నాయకుడైన కైలాష్ గెహ్లాట్ పేరు కూడా సీఎం రేసులో ఉన్నవారి జాబితాలో వినిపిస్తోంది. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. ఢిల్లీలోని ఆప్ సీనియర్ నాయకుల్లో ఆయన ఒకరిగా ఉన్నారు. రవాణా, ఆర్థిక, గృహ వ్యవహారాలు వంటి కీలకమైన శాఖలను ప్రస్తుతం మంత్రిగా నిర్వర్తిస్తున్నారు. 2015 నుంచి ఢిల్లీలోని నజాఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు రెండింటిలోనూ ప్రాక్టీస్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. 2005–2007 మధ్య హైకోర్టు బార్ అసోసియేషన్‌లో మెంబర్ ఎగ్జిక్యూటివ్‌గా కూడా పనిచేశారు.

**పార్టీ వ్యవస్థాపక సభ్యుడు సంజయ్ సింగ్**

ఢిల్లీ సీఎం పీఠం రేసులో ఆప్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్న సంజయ్ సింగ్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. 2018 నుంచి ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్లమెంట్‌లో పలుమార్లు ఆకట్టుకునేలా ప్రసంగాలు చేశారు. ఆప్ ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కీలక సమస్యలపై పార్టీ వైఖరిని మీడియాకు తెలియస్తుంటారు. నిత్యం మీడియా చర్చల్లో పాల్గొంటుంటారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈయన కూడా అరెస్ట్ అయ్యారు.

## ఇమ్రాన్ ఖాన్ పార్టీ ఎంపీలకు కోర్టులో ఊరట..



**ఇస్లామాబాద్: జనవభూమి:** ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ ఎంపీలకు యాంటీ టెర్రరిజం కోర్టు బెయిల్ మంజూరీ చేసింది. తక్షణమే ఆ ఎంపీలను రిలీజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఇస్లామాబాద్‌లో 8వ తేదీన పార్లమెంట్ హౌజ్ నుంచి 10 మంది ఎంపీలను అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ కేసులో యాంటీ టెర్రరిజం జడ్జి అబ్దుల్ హస్నత్ జుల్కర్‌నైన్ వాదనలు విన్నారు. ఆ తర్వాత ఆయన అరెస్టు నుంచి రక్షణ పొందారు. పీటీఐ ఎంపీలను ఇస్లామాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. వారిపై సంజ్ఞానీ పోలీసులు కేసు రిజిస్టర్ చేసుకున్నారు. అరెస్టు అయిన వారిలో షేర్ అఫ్జల్ ఖాన్, మాలిక్ మొహమ్మద్ ఆమిర్ డోగర్, మొహమ్మద్ అహ్మద్ చత్తా, మక్దూమ్ జైన్ హుస్సేన్ కురేషీ, వకాస్ అక్రమ్, జుబైన్ ఖాన్, అవాసీ హైదర్ జాఖర్, సయ్యిద్ షా అహద్ అలీ షా, నసీమ్ అలీ షా, యూసఫ్ ఖాన్ ఉన్నారు. రూ.30 వేల బాండ్‌పై బెయిల్ మంజూరీ చేశారు.

## ట్రంప్ ఓ ఈడియట్, బఫూన్, ఫూల్.. బుక్‌లో రాసిన అటాకర్



**ఫ్లోరిడా: నవభూమి:**అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న గోల్ఫ్ కోర్సులో.. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. గోల్ఫ్ కోర్సులో ఉన్న పొదల నుంచి ఓ వ్యక్తిని ట్రంప్ షూట్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో ర్యాన్ వెస్లే రౌతఅనే 58 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. అతను డోనాల్డ్ ట్రంప్‌ను తీవ్రంగా విమర్శించారు. స్వంతంగా పబ్లిష్ చేసుకున్న బుక్‌లో.. ట్రంప్‌ను అతను తిట్టిపోశాడు. ట్రంప్ ఓ ఈడియట్, బఫూన్, ఫూల్ అంటూ పేర్కొన్నారు. నిందితుడు ర్యాన్ వెస్లీ.. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచాడు. 2018లో ఇరాన్‌తో జరిగిన అణు ఒప్పందం నుంచి విత్‌డ్రా చేసుకోవడం ట్రంప్ చేసిన పెద్ద నేరమని రౌత్ తన బుక్‌లో ఆరోపించారు. దీని వల్లే రష్యాకు టెహ్రాన్ దగ్గరైనట్లు తేల్చారు. డ్రోన్ల సరఫరాతో ఉక్రెయిన్ చాలా నష్టపోయినట్లు ర్యాన్ పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న రాజకీయ పరిస్థితిపై కూడా రౌత్ ఓపీనియన్ ఇచ్చారు. ఆఫ్ఘన్ రెఫ్యూజీలు.. ఉక్రెయిన్ ఓసం ఫైట్ చేయాలన్నారు. తైవాన్, నార్త్ కొరియా, వెనిజులా గురించి కూడా పుస్తకంలో రాశారు. అధ్యక్షుడు నికోలస్ మాడ్యురో నియంతృత్వ పాలన, జనవరి ఆరో తేదీన యూఎస్ క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి ఒక్కటే అన్నట్లు నిందితుడు ర్యాన్ తన బుక్‌లో పేర్కొన్నారు. గోల్ఫ్ కోర్సులో ట్రంప్‌కు 500 గజాల దూరంలో ఉన్న ర్యాన్ నుంచి ఏకే-47 లాంటి రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి హవాయిలో చిన్నవ్యాపారం ఉన్నది.

## డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు.. మరోసారి హత్యాయత్నం?



**వాషింగ్టన్: నవభూమి:**అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు జరిగాయి. ఫోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో ఉన్న తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తుపాకీతో సంచరించాడు. దీంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అతనిపై కాల్పులు జరిపారు. వెంటనే ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్టు సమాచారం. అయితే కాల్పుల ఘటన అనంతరం ట్రంప్ సురక్షితంగానే ఉన్నారని, ప్రస్తుతానికి ఇంతకన్నా వివరాలేవీ లేవని ఆయన ప్రచార బృందం అధికార ప్రతినిధి స్టీవెన్ చెంగ్ తెలిపారు. ట్రంప్ క్షేమమేనని ఆయన భద్రత వ్యవహారాలు చూసే సీక్రెట్ సర్వీస్ విభాగం కూడా ధ్రువీకరించింది. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకునే కాల్పులు జరిగాయా అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.
ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు, అతని నుంచి ఏకే 47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారని న్యూయార్క్ పోస్ట్ వార్తా సంస్థ వెల్లడించింది. కాగా, ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా కాల్పుల శబ్ధాలు వినిపించాయని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే కాల్పులకు పాల్పడింది ఒక్కరా లేదా ఇద్దరా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, వారి ఉద్దేశం ఏంటనే విషయం తెలియదని వెల్లడించాయి. ఘటన గురించి అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు అధికారులు నివేదించారు. ఘటనలో ఎవరికీ గాయాలు అయినట్టు కూడా సమాచారం లేదని స్థానిక పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.
గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌నకు సమీపంలోనే కాల్పులు జరిగాయని ఆయన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ అన్నారు. పొదల్లో ఏకే 47 రైఫిల్ కూడా లభించిందని చెప్పారు. ప్రస్తుతం ట్రంప్ క్షేమంగా ఉన్నారని చెప్పారు. అనుమానితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

## మళ్లీ తోడేలు దాడి: బాధిత కుటుంబాలతో సీఎం యోగి భేటీ



**లఖ్‌నవూ- నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లో బహరాయిచ్ జిల్లాలో మనుషులపై తోడేళ్లు దాడి ఘటనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి బహరాయిచ్ సబ్ డివిజన్ పరిధిలో డాబాపై నిద్రిస్తున్న అర్మణ్ అలీ(13)పై తోడేలు దాడి చేసింది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు అతడిని బహరాయిచ్ మెడికల్ కాలేజీకి తరలించారు.
జిల్లాలో వరుస తోడేళ్ల దాడి ఘటనల నేపథ్యంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బహరాయిచ్ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం తోడేళ్ల దాడిలో గాయపడిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం వారిలో సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. తోడేళ్ల భారీ నుంచి రక్షిస్తామని జిల్లా ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. అందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారికి వివరించారు. జిల్లాలో తోడేళ్ల సంచారం లేకుండా చేసేందుకు అటవీ శాఖ, పోలీసులతోపాటు జిల్లా అధికారులు కలిసి పని చేస్తారని వారికి భరోసా కల్పించారు. ఇప్పటికే తోడేళ్ల దాడిని విపత్తుగా నిర్ణయించిన సంగతిని సీఎం యోగి వారికి గుర్తు చేశారు. తోడేళ్ల దాడిలో మరణించిన కుటుంబానికి రూ. 5 లక్షల నష్ట పరిహారంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ దాడిలో గాయపడిన వారికి యాంటీ రాబిస్ ఇంజెక్షన్లు ద్వారా చికిత్స అందిస్తుందని ఆయన వివరించారు.
ఉత్తరప్రదేశ్‌లో బహరాయిచ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో తొడేళ్లు వరుసగా దాడి చేస్తున్నాయి. ఈ దాడిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. 35 మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ బేడియా పేరిట యోగి ప్రభుత్వం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 6 తోడేళ్లను అటవీ శాఖ అధికారులు బంధించిన విషయం విధితమే.

## భారీ వర్షాలతో యూపీ అతలాకుతలం : 14 మంది మృతి



**న్యూఢిల్లీ- నవభూమి:** ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలమవుతుంది. రాష్ట్రంలోని నదులు గంగా, శారదా, గాగ్రా తదితర నదులు ప్రమాదకర స్థాయిని మించి పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా శనివారం మీరట్‌లోని మూడంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో 10 మంది మరణించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ మీనా వివరించారు.అలాగే వివిధ ప్రాంతాల్లో నీట మునిగి మరో నలుగురు మృతి చెందారని తెలిపారు. ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది.
ఇక బుదాన్‌లో గంగా నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తుంది. అరియాతోపాటు పలు ప్రాంతాల్లో యమున నది ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. అలాగే లక్ష్మీపూర్ ఖేర్‌లో శరదా నది, బారాబంకితోపాటు అయోధ్యలో గాగ్రా నది పరవళ్లు తొక్కుతూ ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తుందని విపత్తు నిర్వహణ కమిషనర్ తన నివేదికలో స్పష్టం చేశారు. గత 24 గంటల్లో 2.2 మి. మీ. వర్షపాతం నమోదయిందని విపత్తు నిర్వహణ కమిషనర్ కార్యాలయం పేర్కొంది.ఇక గంగ, యమునా నదులకు వరద పోటెత్తడంతో.. ప్రయాగ్ రాజ్‌లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైనాయి. అలాగే నగరంలోని పలు కాలనీలు సైతం నీటి మునిగాయి.
జిల్లాలోని 15 ప్రాంతాలు వరద తాకిడికి గురయ్యాయని ఉన్నతాధికారులు వివరించారు. దీంతో నిరాశ్రయులైన వందలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వారు స్పష్టం చేశారు.

## నమ్మశక్యం కాని నిజం... అగ్ర రాజ్యంలో ఇది మినీ భారత్!



**న్యూఢిల్లీ- నవభూమి:** విదేశీ విద్య, ఉన్నతోద్యోగాల కోసం అమెరికా వెళ్లే భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతున్న సంగతి తెలిసిందే. భారతీయులు తమ డాలర్ డ్రీమ్స్ కు అమెరికాను లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. మనదేశం నుంచి ఎక్కువ మంది వలస వెళ్తున్న దేశంగానూ అమెరికా రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో అమెరికాలో భారతీయుల సంఖ్య పెరుగుతోంది. ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్న భారతీయులు ఆ తర్వాత శాశ్వత నివాసం సైతం పొందుతున్నారు. దీంతో అమెరికాలో కొన్ని ప్రాంతాలు మినీ భారత్ ను తలపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికాలోని పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన కాలిఫోర్నియాలో భారతీయుల జనాభా భారీగా పెరుగుతుండటం విశేషం. కాలిఫోర్నియాలోనే వివిధ బహుళజాతి సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి. అలాగే కాల్ టెక్ వంటి ప్రపంచ ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్న భారతీయుల జనాభా కాలిఫోర్నియాలో భారీగా పెరుగుతోంది. 2013 నుండి 2023 వరకు కాలిఫోర్నియాలో భారతీయుల సంఖ్య 300,000 కంటే ఎక్కువ పెరిగింది. దీంతో కాలిఫోర్నియాలో వేగంగా పెరుగుతున్న సమూహాల్లో భారతీయులు అగ్రస్థానంలో నిలిచారు. 2023 నాటికి కాలిఫోర్నియాలో 925,000 మంది భారతీయులు, భారతీయ అమెరికన్లు ఉన్నట్లు అంచనా, ఇది 2013లో 620,000 నుండి దాదాపు 50% పెరగడం విశేషం, మరోవైపు మొత్తం మీద కాలిఫోర్నియా మొత్తం జనాభా కేవలం 2% మాత్రమే పెరగడం గమనార్హం. దీన్ని బట్టి కాలిఫోర్నియాలో భారతీయుల హవా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. శాన్ జోక్విన్, శాన్ ఫ్రాన్సిస్కో వంటి కౌంటీల్లో భారతీయుల సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే బే ఏరియాల్లోనూ భారతీయ సంఘాలు పెరిగాయి. భారతీయ వలసదారులను ఆకర్షిస్తున్న టెక్, బయోటెక్ పరిశ్రమలలో ఉద్యోగావకాశాల కారణంగా ఈ పెరుగుదల ఎక్కువగా ఉంది. జననాలు, అంతర్జాతీయ వలసలు కూడా జనాభా పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. డబ్లిన్, శాన్ రామన్ వంటి నగరాల వేగవంతమైన విస్తరణలో భారతీయ అమెరికన్లు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు, మంచి పాఠశాలలు, సురక్షితమైన పరిసరాలు, సిలికాన్ వ్యాలీకి సమీపంలో ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడ భారతీయుల జనాభా పెరుగుతోంది.

## ట్రంప్‌పైనే ఎందుకు..? వాళ్లపై హత్యాయత్నాలు చేయలేదేం..? : ఎలాన్ మస్క్



**న్యూఢిల్లీ- నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ )పై వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే రెండు సార్లు ఆయనపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. అయితే కాల్పుల ఘటన అనంతరం ట్రంప్ సురక్షితంగానే ఉన్నారని ఆయన ప్రచార బృందం అధికార ప్రతినిధి స్టీవెన్ చెంగ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై హత్యాయత్నం ఘటనపై బిలియనీర్, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ స్పందించారు. ఈ మేరకు డెమోక్రాటిక్ పార్టీ నేతలపై సందేహం వ్యక్తం చేశారు.మాజీ అధ్యక్షుడిపైనే ఎందుకు మర్డర్ అటెంప్ట్ జరుగుతోందని సందేహం వ్యక్తం చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను చంపేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'వారు డొనాల్డ్ ట్రంప్‌ను ఎందుకు చంపాలనుకుంటున్నారు..?' అని ఎక్స్ వినియోగదారు అడిగిన ప్రశ్నకు మస్క్ సమాధానమిస్తూ.. 'అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను హత్య చేసేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్న ఎమోజీని జత చేశారు. ప్రస్తుతం మస్క్ ట్వీట్ వైరల్‌గా మారింది. నవంబర్ 5న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు ఎలాన్ మస్క్ పూర్తి మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవలే ట్రంప్‌ను మస్క్ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ కూడా చేశారు.
కాగా, ఫోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో ఉన్న తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తుపాకీతో సంచరించాడు. దీంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అతనిపై కాల్పులు జరిపారు. వెంటనే ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్టు సమాచారం. అయితే కాల్పుల ఘటన అనంతరం ట్రంప్ సురక్షితంగానే ఉన్నారని, ప్రస్తుతానికి ఇంతకన్నా వివరాలేవీ లేవని ఆయన ప్రచార బృందం అధికార ప్రతినిధి స్టీవెన్ చెంగ్ తెలిపారు. ట్రంప్ క్షేమమేనని ఆయన భద్రత వ్యవహారాలు చూసే సీక్రెట్ సర్వీస్ విభాగం కూడా ధ్రువీకరించింది. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకునే కాల్పులు జరిగాయా అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.
రెండు నెలల క్రితమే..ట్రంప్ పై రెండు నెలల క్రితమే హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. జూలై 13న పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్ అనే వ్యక్తి సమీపంలోని గోడౌన్ మీదినుంచి ఆయనపై కాల్పులు జరిపాడు. దీంతో ఆయన కుడి చెవిని తాకుతూ తూటా దూసుకెళ్లింది. ట్రంప్ రక్తమోడుతూనే అమాంతం డయాస్ కిందకు ఒరిగి తనను తాను కాపాడుకున్నారు. నాటినుంచి ఆయనకు భద్రతను మరింత పెంచారు. ఆ తర్వాత ట్రంప్ ర్యాలీలో మరోసారి భద్రతా వైఫల్యం బయటపడింది. గత నెల 30న పెన్సిల్వేనియా లోని జాన్స్‌టౌన్ లో జరిగిన ప్రచార ర్యాలీలో ఓ దుండగుడు వేదికవైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ స్టేజ్‌పై మాట్లాడుతున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు వేగంగా స్టేజ్ వైపు దూసుకొచ్చాడు. దాదాపు మీడియా పాయింట్ వరకూ వచ్చేశాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతడిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.

## లీకైన ఆయిల్ పట్టుకుంటుండగా పేలిన ట్యాంకర్.. 25 మంది మృతి

**హైతీ- నవభూమి::** ట్యాంకర్ ట్రక్కు నుంచి లీకవుతున్న ఆయిల్‌ను పట్టుకోవడానికి కొందరు పౌరులు ఎగబడ్డారు. అయితే అదే సమయంలో ఆ ట్యాంకర్‌కు నిప్పంటుకుని పేలుడు సంభవించింది. హైతీ దేశంలోని మిరాగోనే పట్టణంలో శనివారం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో 25 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలిని హైతియన్ ప్రధాని గ్యారీ కొనిల్లే సందర్శించారు. ప్రమాదస్థలి చాలా భయానకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. క్షతగాత్రులను హెలికాప్టర్ ద్వారా దగ్గరలోని దవాఖానలకు తరలించామని, అత్యవసర బృందాలు ప్రమాద స్థలిలో పనిచేస్తున్నాయని చెప్పారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ మంగళవారం 17, సెప్టెంబర్, 2024

## హారర్‌ను మించి వణికిస్తున్న 'సెక్టార్ 36'



సాధారణంగా హారర్ సినిమాలు భయపెడుతుంటాయి. ఏ వైపు నుంచి ఏం జరుగుతుందా అనే భయంతో ప్రేక్షకులు వణికిపోతుంటారు. రాత్రికి అవే సీన్స్ గుర్తొస్తాయని కొంతమంది ఈ తరహా సినిమాలకు దూరంగా ఉంటారు. మరికొంతమంది తోడు చూసుకుని మరీ ఈ సినిమాలు చూస్తుంటారు. అయితే హారర్ జోనర్ కాకపోయినా ఇప్పుడు ఒక సినిమా ప్రేక్షకులను భయపెడుతోంది. ఆ సినిమా పేరే 'సెక్టార్ 36'. విక్రాంత్ మాసే ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమా, క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందింది. దినేశ్ – జ్యోతి నిర్మించిన ఈ సినిమాకి ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహించాడు. దీపక్ దోబ్రియాల్ .. ఆకాశ్ ఖురాన ముఖ్యమైన పాత్రలను పోషించారు. ఈ సినిమాను ఈ నెల 13వ తేదీన నేరుగా నెట్ ఫ్లిక్స్ వేదికపైకి తీసుకుని వచ్చారు. హిందీతో పాటు తెలుగు .. తమిళ .. మలయాళ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. 2006లో నోయిడాలో జరిగిన వరుస హత్యల నేపథ్యంలో నడిచే కథ ఇది. ప్రేమ్ సింగ్ అనే వ్యక్తి చిన్నప్పుడు తనకి ఎదురైన పరిస్థితుల కారణంగా సైకోగా మారిపోతాడు. మురికి ప్రాంతానికి చెందిన పిల్లలను కిడ్నాప్ చేసి .. వాళ్లను అత్యంత దారుణంగా చంపుతుంటాడు. ఆ తరువాత వాళ్ల అవయవాలను అక్రమంగా అమ్ముతుంటాడు. హత్యలు జరిగే తీరు ప్రేక్షకులను భయభ్రాంతులకు గురిచేస్తుంది.

నవచిత్ర



## సన్య మల్హోత్రా స్టన్నింగ్ లెదర్ కోట్ లుక్



సన్యా మల్హోత్రా నేటితరంలో బాలీవుడ్‌లో హాటెస్ట్ టాలెంట్ అన్న సంగతి తెలిసిందే. తన అద్భుతమైన నటప్రతిభ, బహుముఖ ప్రజ్ఞతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ బాలీవుడ్‌లో అత్యంత డిమాండ్ ఉన్న నటీమణిగా ఎదిగింది. విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం సన్య కెరీర్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో సన్య రెజ్లర్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటి నుండి బదాయి హో, కథల్, జవాన్ సహా విభిన్న చిత్రాలలో అద్భుత పాత్రల్లో నటించి మెప్పించింది. మాస్ కా దాస్ స్పెషల్ సినిమాయేతర నేపథ్యం నుండి వచ్చినా కానీ, సన్యా పరిశ్రమలో తనకంటూ ఒక పవర్‌హౌస్ పెర్ఫామర్‌గా స్థిరపడింది. వరుసగా అద్భుత మైన ప్రదర్శనలతో తన పరిధిని విస్తరించింది. సన్య తన అభిమానులకు నిరంతర ఫోటోషూట్లతోను అన్ లిమిటెడ్ ట్రీట్ ని ఇస్తోంది. ఇప్పుడు కూడా తన స్థాయిని స్టైల్ కంటెంట్ ని ఎలివేట్ చేసే ఫోటోషూట్ తో అభిమానుల హృదయాల్లోకి ఈ భామ దూసుకెళ్లింది. సన్య తాజా ఫోటోషూట్ ఇప్పుడు అంతర్జాలంలో హాట్ టాపిక్ గా మారింది. సాన్య మునుపెన్నడూ కనిపించని కొత్త లుక్ తో మెస్మరైజ్ చేస్తోంది. ఆల్ లెదర్ లుక్ తో తన పొడుగు కాళ్ల సౌందర్యాన్ని ఎలివేట్ చేస్తూ సన్య మల్హోత్రా ఇచ్చిన ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ లో గుబులు పుట్టిస్తోంది. సన్య ఈసారి ఫోటోషూట్ కోసం రకరకాల డిజైనర్ దుస్తులను ఎంపిక చేసుకుంది. వీటిలో బ్రౌన్ లెదర్ జాకెట్ లో సాన్య ఎంతో ప్రత్యేకంగా కనిపించింది. సాన్య థై హై రూపం.. సాన్య థై స్లిట్ రూపం.. సాన్య లాంగ్ ఫ్రాక్ గెటప్.. సాన్య డిజైనర్ థండర్ షోస్ ఇలా రకరకాల కోణాల్లో ఈ ఫోటోషూట్ ప్రత్యేకంగా మారింది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్‌లో వైరల్‌గా దూసుకెళుతోంది.



సన్య మల్హోత్రా

## పరువు కోసం చచ్చిపోతా.. డ్రగ్స్ కేసులో మీడియాపై మండిపడిన హేమ



బెంగళూరు రేవ్ పార్టీ లో టాలీవుడ్ సినీ నటి హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. హేమ డ్రగ్స్ తీసుకున్నట్టు నివేదికలో పేర్కొన్న పోలీసులు ఎండీఎంఏ మెడికల్ రిపోర్ట్‌ను కూడా జత చేశారు. ఈ కేసులో నటి హేమతోపాటు 88 మంది డ్రగ్స్ తీసుకున్నారని పోలీసులు వివరించారు. చార్జ్‌షీట్‌లో రేవ్ పార్టీ నిర్వాహకులుగా 9 మందిని పేర్కొన్నారు. అయితే తాను డ్రగ్స్ తీసుకున్నట్లు పలు మీడియా ఛానళ్లు ప్రచారం చేయడంపై నటి హేమ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒక వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. నేను డ్రగ్స్ తీసుకున్నట్లు గతంలో ఎలా అయితే పలు మీడియా ఛానళ్లు ప్రచారం చేశారో.. అదే పాత వార్తలను తీసుకువచ్చి మళ్లీ ప్రచురిస్తున్నారు. హేమకు పాజిటివ్ వచ్చింది అంటూ ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు. పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్ నేనే ఇంకా చూడలేదు. మీరు ఎలా చూశారు అంటూ మీడియాపై మండిపడింది హేమ. తానే స్వయంగా మీడియా పెద్దల వద్దకు వస్తానని.. వారే టెస్ట్ చేయించాలని హేమ సవాల్ విసిరారు. డ్రగ్స్ తీసుకున్నట్లు తేలితే ఎంతటి శిక్షైనా అనుభవిస్తానని నెగిటివ్ వస్తే తనకు న్యాయం చేయాలన్నారు. పరువు కోసం చచ్చిపోవడానికైనా సిద్ధమని హేమ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మతాల మధ్య చిచ్చు పెట్టిన గొర్రె.. ఇంట్రెస్టింగ్‌గా సుహాస్ 'గొర్రెపురాణం' ట్రైలర్




విలక్షణమైన పాత్రలతో తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు టాలీవుడ్ యువ హీరో సుహాస్ గత నెల 'ప్రసన్నవదనం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంచి విజయాన్ని అందుకున్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గొర్రెపురాణం ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. ఫోకల్ సినిమాస్ బ్యానర్‌పై ప్రవీణ్ రెడ్డి సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాను సెప్టెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉండడంతో ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక గొర్రె చేసిన పని వలన రెండు మతాలకు చెందిన ప్రజలు గొడవపడుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. అయితే అసలు గొర్రెకు హిందు, ముస్లింలకు మధ్య గొడవ ఏంటి.. రెండు మతాలకు చెందిన ఆ ఊరి ప్రజలు అసలు గొర్రెను ఎందుకు చంపాలి అనుకుంటారు. సుహాస్ జైలులో ఎందుకు ఉంటాడు. గొర్రెకు సుహాస్‌కు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా సినిమా చూడాల్సిందే.

## ఎంఎస్ సుబ్బలక్ష్మిగా మారిన విద్యాబాలన్.. బయోపిక్ ఏమైనా ప్లాన్ చేస్తుందా.?



ప్రముఖ లెజెండరీ క్లాసికల్ సింగర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో బాలీవుడ్ హీరోయిన్ విద్యా బాలన్ నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి బాలీవుడ్ చిత్ర పరిశ్రమ వర్గాలు. ఇప్పటికే దివంగత నటి సిల్క్ స్మితా బయోపిక్ డర్టీ పిక్చర్ సినిమాలో నటించి బ్లాక్ బస్టర్ అందుకున్న విద్యాబాలన్ మళ్లీ మరో బయోపిక్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది.నేడు లెజెండరీ క్లాసికల్ సింగర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి 108వ జయంతి. ఈ సందర్భంగా ఎంఎస్ సుబ్బలక్ష్మికి నివాళులు అర్పిస్తూ.. తనలాగే రెడీ అయ్యి విద్యాబాలన్ ఫొటోలు దిగింది. అచ్చం ఎంఎస్ సుబ్బలక్ష్మిలా ఉన్న విద్యా ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు విద్యాబాలన్ ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ ఏమైనా ప్లాన్ చేస్తుందా అని కామెంట్లు పెడుతున్నారు. నా చిన్నప్పటి నుంచి ఉదయం నిద్ర లేవగానే నేను వినే మొదటి గొంతు సుబ్బులక్ష్మి గారిది. ఆమె ఓ ఆధ్యాత్మిక శక్తి. ఆమెకు ఇలా నివాళులర్పించడం చాలా ఆనందంగా, గౌరవంగా ఉంది అంటూ విద్యాబాలన్ రాసుకోచ్చారు.

## ఫైనల్‌గా ఓటీటీలోకి తలైవా లాల్ సలామ్.. కానీ కొత్త వెర్షన్‌లో అంటోన్న ఐశ్వర్య రజినీకాంత్..!




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం లాల్ సలామ్ . ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం వహించింది. లాల్ సలామ్‌లో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 9న భారీ అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది.

కాగా సినిమా థియేటర్లలోకి వచ్చి ఏడు నెలలు దాటిపోయినప్పటికీ ఇంకా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందనేది డైలామా కొనసాగుతోంది. చాలా రోజుల సస్పెన్స్ తర్వాత లాల్ సలామ్ డిజిటల్ డెబ్యూ ఇవ్వబోతుందన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం.కాగా ఓటీటీ విడుదలపై ఐశ్వర్య రజినీకాంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమా చివరలో ముందుగా తీసివేయబడ్డ కొంత ఫుటేజీని డైరెక్టర్ కట్ వెర్షన్‌లో మళ్లీ జోడించాం. ఇది థియాట్రికల్ వెర్షన్‌కు పూర్తిగా భిన్నంగా ఉండబోతుంది. పొడగించిన కట్ కూడా సినిమాలో రాసిన విధంగా ఉండాలనుకున్నాం. ఏఆర్ రెహమాన్ కూడా దీని కోసం రీస్కోర్ చేశారు. ఇందుకోసం ఆయన ఎలాంటి అదనపు పారితోషికం తీసుకోలేదని చెప్పుకొచ్చిందిలాల్ సలామ్ ఓటీటీలోకి త్వరలోనే రాబోతుందని చెప్పిన ఐశ్వర్య.. ఇంతకీ ఏ తేదీ అనేది క్లారిటీ ఇవ్వలేదు. మొత్తానికి థియాట్రికల్ వెర్షన్‌తో నిరాశలో మునిగిపోయిన తలైవా అభిమానులకు కొత్త వెర్షన్ ఎలాంటి ఫీల్ అందిస్తుందో చూడాలి మరి. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరణ్ తెరకెక్కించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## రజినీకాంత్ వెట్టైయాన్ ఆడియో లాంచ్ డేట్, ప్లేస్‌పై మేకర్స్ క్లారిటీ



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి వెట్టైయాన్ జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వెట్టైయాన్ షూటింగ్ పూర్తయిందంటూ చిత్రీకరణ పూర్తయిన సందర్భంగా చిత్రయూనిట్ దిగిన స్టిల్ నెట్టింట వైరల్ చక్కర్లు కొడుతోంది.

ఈ చిత్రాన్ని అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది తలైవా టీం. తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్ వార్తను అందించారు మేకర్స్. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో సెప్టెంబర్ 20న గ్రాండ్‌గా వెట్టైయాన్ ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈవెంట్‌లో తలైవాతోపాటు చిత్రయూనిట్ చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొననున్నారు. ఇటీవలే విడుదల చేసిన మనసిలాయో నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వెట్టైయాన్ టైటిల్ టీజర్ నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో కూలీ చిత్రంలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే.

## నీరజ్ చోప్రాకు గాయం.. మను బాకర్ రియాక్షన్ ఇదే..



**న్యూఢిల్లీ–నవభూమి:** భారత 'గోల్డెన్ బాయ్' నీరజ్ చోప్రా కు గాయమైన విషయం తెలిసిందే. చాలాకాలంగా గజ్జల్లో గాయం వేధిస్తున్నా పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన ఈ స్టార్ జావెలిన్ త్రోయర్.. తాజాగా ఆ గాయానికి తోడు ఎడమ చేతి ఎముక విరిగినా డైమండ్ లీగ్ ఫైనల్స్ బరిలో నిలిచి రెండో స్థానంలో నిలిచాడు. తుదిపోరులో ఒకే ఒక్క సెంటిమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయినా.. ఏడాది పాటు నిలకడగా రాణించి 2024 సీజన్‌ను విజయవంతంగా ముగించాడు. ఈ ఫైనల్‌కు తాను చేతి గాయంతోనే బరిలోకి దిగినట్లు పోటీ అనంతరం నీరజ్ సోషల్ మీడియా ద్వారా తెలిపాడు. ఈ మేరకు చేతి ఎక్స్? రే ఫొటోను షేర్ చేశాడు. ఈ ఏడాదిలో ఇదే చివరి పోటీ అని.. పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి కొత్త సీజన్‌లో అడుగుపెట్టాలనే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పుకొచ్చాడు. 2025లో కలుద్దాం అంటూ సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌పై ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్, స్టార్ షూటర్ మను బాకర్ స్పందించింది. నీరజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. '2024ను అద్భుతంగా ముగించిన ఛాంపియన్ నీరజ్ చోప్రాకు అభినందనలు. గాయం నుంచి నువ్వు త్వరగా కోలుకొని.. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నా' అని ఎక్స్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## లారీ డ్రైవర్‌తో గొడవ.. కారు దిగొచ్చి కాలర్ పట్టుకొన్న గంభీర్



**న్యూఢిల్లీ–నవభూమి::** భారత హెడ్‌కోచ్ గౌతం గంభీర్ కు ఆటపట్ల ఉన్న అంకితభావం తెలిసిందే. ఓపెనర్‌గా రికార్డు స్కోర్లు కొట్టిన గౌతీకి కోపం మాత్రం ముక్కుమీదే ఉంటుందని కూడా చదివాం, చూశాం కూడా. అందుకనే ఏమో మైదానంలో ఎంతో దూకుడుగా ఉండే గంభీర్ వివాదాలతో తరచూ వార్తల్లో నిలిచేవాడు. రిటైర్మెంట్ అనంతరం ఐపీఎల్‌లో మెంటార్‌గానూ దుందుడుకుగా వ్యవహరించడం చూశాం. మైదానంలోపలే కాదు బయట కూడా గంభీర్ గొడవకు ఏమాత్రం తగ్గడని కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గంభీర్ ఓసారి లారీ డ్రైవర్‌తో గొడవ పడ్డాడు. దాదాపు అతడికి కొట్టినంత పనిచేశాడు అని చోప్రా తెలిపాడు.

నవక్రీడ

## ఆసీస్, ఇంగ్లండ్ టీ20 సిరీస్ డ్రా



**న్యూఢిల్లీ–నవభూమి:**ఓల్డ్ ట్రాఫర్డ్: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1–1తో డ్రాగా ముగిసింది. ఈ సిరీస్ తొలి రెండు మ్యాచ్‌లలో ఇరు జట్లు తలా ఒకటి గెలువగా ఆదివారం ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా జరగాల్సిన మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో రెండు అగ్రశ్రేణి జట్ల మధ్య బ్లాక్‌బస్టర్ పోరును చుద్దామనుకున్న క్రికెట్ అభిమానులకు నిరాశే ఎదురైంది. ఆతిథ్య జట్టుతో ఆస్ట్రేలియా గురువారం నుంచి ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**